TIMES OF VARTHA (25-04-2025)M_times of varha main (13-2).qxd 4/25/2025 7:15 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ శుక్రవారం, 13 - ఏప్రిల్ - 2025 సంపుటి : 25 సంచిక : 267 పేజీలు 08 వెల : 6/-


## పంచాయతీలకు ఎన్నికల్లేవు..

# అభివృద్ధికి నిధుల్లేవు!

### ఢిల్లీ పార్టీల మోసాలను ప్రజలు గమనిస్తున్నారు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికల్లేవు.. అభివృద్ధికోసం నిధుల్లేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పాలనలో 'పల్లె ప్రగతి'ని గురువారం ఎక్స్ వేదికగా ఆయన గుర్తుచేసుకున్నారు. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. స్థానికంగా పాలకవర్గం లేకపోవడంతో కేంద్రం ఇవ్వాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు కావడం లేదన్నారు. దీంతో గ్రామాల్లో కనీస వసతులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. చివరికి పంచాయతీ సిబ్బందికి వేతనాలు, ఉపాధిహామీ కూలీలకు పనిదినాలు లేకపోవడం బాధాకరమని కేటీఆర్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీకి, పచ్చని పల్లెలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెసకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని కేటీఆర్ హెచ్చరించారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

### పార్టీ శ్రేణులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో అతి త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇందుకోసం సిద్ధంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ఖమ్మంలో మంత్రి క్యాంపు ఆవరణలో గురువారం జరిగిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు, నాయకులు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తిప్పి కొట్టాలని.. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమా లను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సీతమ్మ సాగర్, సీతారామ ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర జల సంఘం (సీడ బ్ల్యూసీ) నుంచి అనుమతులు లభించాయని, మూడేళ్లలో పూర్తిచేసి తీరుతామని ప్రకటించారు.

## సింధూ జలాలు అడ్డుకోవడం యుద్ధప్రకటనే

- ప్రతీకార చర్యలను ప్రకటించిన పాకిస్తాన్ సిమ్లాతో సహా అన్ని ఒప్పందాలు రద్దు
- పాక్ గగనతలంమీదుగా భారత్ విమానాల ప్రయాణంపై నిషేధం
- భారతీయులకు సార్క్ వీసా పర్మిట్లు నిలిపివేత
- భారత్‌తో వాణిజ్య లావాదేవీలకు బ్రేక్



ఇస్లామాబాద్ : పహల్గామ్ దారుణ దాడి తర్వాత భారత ప్రభుత్వం తీసుకున్న కఠిన చర్యల నేపథ్యంలో మరో గత్యంతరం లేని పరిస్థితుల్లో తాము ప్రతిస్పందించాలని పాకిస్తాన్ నిర్ణయించింది. దీంతో పాక్ భద్రతా వ్యవహారాల అత్యున్నత కమిటీ గురువారం సమావేశమై గంటల తరబడి చర్చించి భారతదేశంతో ప్రస్తుతం ఉన్న సిమ్లా ఒప్పందంతో సహా అన్న ఒప్పందాలనూ ప్రస్తుతానికి రద్దు చేసుకోవాలని నిర్ణయించింది. భారతదేశం పాకిస్తానీ పౌరులకు అన్ని వీసాలను రద్దు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఇస్లామాబాద్ కూడా సార్క్ వీసా మినహాయింపు పథకం కింద భారతీయులకు జారీ చేసిన పర్మిట్లను నిలిపివేయాలని నిర్ణయించింది. హైకమిషన్ లోని భారత దౌత్య సిబ్బంది సంఖ్యను 30కి కుదించాలని నిర్ణయించింది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలన్న భారత నిర్ణయాన్ని మాత్రం పాకిస్తాన్ జీర్ణించుకోలేకపోయింది. దీనిని చావుదెబ్బగా భావించిన ఇస్లామాబాద్ మరో గత్యంతరం లోని పరిస్థితుల్లో ఈ ఒప్పందం ప్రకారం పాక్ కు నీటి ప్రవాహాన్ని నిలిపివేయడం నదీజలాల హక్కుల అతిక్రమణగా పేర్కొంది. దీనిని యుద్ధ చర్య గా పరిగణిస్తున్నట్లు పేర్కొంది. దీనిపై నేషనల్ పవర్ స్పెక్ట్రం స్పందిస్తుందని మాత్రం పేర్కొంది. పాక్ లో ప్రవహించే సింధు, జీలం, చీనాబ్.. జలాలు పారకపోతే.. సగం దేశం ఎడారిగా తయారవు తుంది. కోట్లాది మంది పై దీని ప్రభావం పడుతుంది. ఇప్పటికే పాకిస్తాన్ లో తీవ్రమైన నిటి కొరత ఉంది. భారత్ అశనిపాతం వంటి నిర్ణయంతో పాకిస్తాన్ కు చావుదెబ్బ తప్పదు. కానీ, పాకిస్తాన్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించింది. సిమ్లాతో సహా అన్ని ద్వైపాక్షిక ఒప్పందాల నిలిపివేత పాకిస్తాన్ హక్కుగా పేర్కొంది. కానీ, భారతదేశం తన నిర్ణయాలని విరమించుకునే వరకూ తాము సిమ్లా ఒప్పందంతో సహా అన్ని ఒప్పందాలను రద్దు చేసుకునే హక్కును వినియోగించుకొంటున్నట్లు పాక్ ఒక ప్రకటనలో తెలిపింది.

# ఊహించని రీతిలో ఉగ్రవాదులకు శిక్ష

- ప్రతి టెర్రరిస్టును వేటాడి, వెంటాడి శిక్షిస్తాం
- ప్రపంచంలో ఏ మూలలో నక్కినా వెంబడిస్తాం
- వారికి మద్దతిచ్చిన వారిని మట్టిలో కలిపే సమయం ఆసన్నమైంది
- 140కోట్ల మంది ప్రజల సంకల్పం ఇదే
- పహల్‌గామ్‌లో జరిగింది పర్యాటకులపై దాడి కాదు..భారతీయ ఆత్మపై జరిగిన దాడి
- భారతీయ సమాఖ్యతా స్ఫూర్తిని టెర్రరిజం విచ్ఛిన్నం చేయలేదు
- బీహార్‌లో జరిగిన సభలో ప్రధాని మోడీ



మధుబని(బీహార్): జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్‌లో టెర్రరిస్టులదాడిలో 26 మంది మరణించిన ఘటనపై ప్రధాని తీ వ్రఆగ్రహాన్ని, ఆవేశాన్ని వ్యక్తం చేశారు. భారతదేశం ప్రతి టెర్రరిస్ట్ ను వేటాడి మరీ వా రినీ, వారికి మద్దతు ఇచ్చేవారిని వాళ్లు జన్మలో ఊహించని విధంగా శిక్షించి తీరుతుందని ప్రధాని మోదీ హెచ్చరించారు. భారతీయ ఐక్యతా స్ఫూర్తి ఎప్పటికీ విచ్ఛి న్నం కాబోదని స్పష్టం చేశారు. బీహార్ లో ని మధుబనిలో ఒక ప్రభుత్వ కార్యక్రమం లో పాల్గొనేందుకు వచ్చిన ప్రధాని ఆరంభంలోనే పహర్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి నివాళులర్పించి అనంతరం ప్రసంగించారు. టెర్రరిస్ట్ చ ర్య దేశంలో ప్రజలందరినీ కలచివేసిందన్నారు. దేశం మొత్తం మృతుల కుటుంబాలకు అండదండగా ఉంటుందని, గాయపడినవారంతా కోలుకునేలా ప్రభు త్వం శాయశక్తులా కృషి చేస్తుందని మో దీ స్పష్టం చేశారు. ఎందరో ప్రాణాలు కో ల్పోయారు. వారిలో ఒకరి కొడుకు, మరొకరి సోదరుడు, మరో సోదరి తన భర్తను కోల్పోయింది. వారిలో వివిధ భాషలు మాట్లాడే వారు ఉన్నా వారంత భారతీయులే అంటూ ప్రధాని తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. కార్గిల్ నుంచి కన్యాకుమారివరకూ ఉన్న ప్రజలు కన్నీటిపర్యంత అయ్యారు. టెర్రరిస్ట్ లపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఇది అమాయక పర్యాటకులపై దాడి కాదు. శతృవులు భారతదేశం ఆత్మ పై చేసిన దాడి ఇది అని అంటూ తీవ్ర ఆగ్రహంతో రగిలిపోయారు ప్రధాని. దాడిలో పాల్గొన్న టెర్రరిస్ట్ లు, దాడికి కుట్రపన్నిన వారు జన్మలో ఊహించలేని విధమైన శిక్ష ఎదుర్కొంటారని మోదీ అన్నారు. వారందరికీ బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. ఇది 140 కోట్ల మంది ప్రజల సంకల్పం అదే%ౌ% ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇస్తున్నవారిని సమూలంగా నాశనంచేస్తుందని, ఉగ్రవాద చర్యలకు మద్దతు ఇస్తున్న పాకిస్తాన్ ను ఉద్దేశించి ప్రధాని అన్నారు.

**టెర్రరిస్ట్‌లను వేటాడి, వేధించి మరీ శిక్షిస్తాం**

ఇదే వేదిక నుంచి ప్రపంచానికి ఓ సందేశం పంపుతూ మోదీ.. భారతదేశం ప్రతి ఉగ్రవాదినీ, వారికి మద్దతు ఇచ్చేవారిని గుర్తించి, పట్టుకుని వేధించి మరీ శిక్షిస్తుంది. ప్రపంచంలో ఎక్కడ దాగిఉన్నా. వెంబడించి మరీ కఠినంగా శిక్షిస్తాం అని అన్నారు. భారతీయ సమైక్యతా స్ఫూర్తిని టెర్రరిజం విచ్ఛిన్నం చేయబోదని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు శిక్ష తప్పదు.

మిగతా 8లో..

# సీతమ్మ సాగర్‌కు క్లియరెన్స్

- సీతారామ ఎత్తిపోతలకూ సాంకేతిక అనుమతి
- కేంద్ర ప్రభుత్వానికి జలసంఘం సిఫారసు
- సీతమ్మ సాగర్‌కు 67టిఎంసిల కేటాయింపు
- రాష్ట్ర విభజన తరువాత ఈ రెండు ప్రాజెక్టులకు అనుమతి లభించడం విశేషం
- భద్రాద్రి, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాకు తాగు, సాగు నీరు అందించనున్న ప్రాజెక్టులు
- ఇది ప్రభుత్వ విజయం :డిప్యూటీ సిఎం భట్టి




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సీతమ్మసాగర్ ప్రాజెక్టు, సీతారామ ఎత్తిపోతల పథకం(ఎస్ఆర్ఎల్ఎస్) లకు కేంద్ర జలసంఘం(సిడ బ్లూసి) సాంకేతిక అనుమతులు ఇచ్చింది. గురువారం న్యూఢిల్లీలో జ రిగిన 158వ సాంకేతిక సలహా కమిటీ (టిఎసి) సమావేశంలో ఈ మేరకు సిఫార్సు చేసింది. కేంద్ర జలసంఘం సెక్రెటరీ దేవశ్రీ ము ఖర్జీ, కేంద్ర జలసంఘం చైర్మన్ డాక్టర్ ముఖేష్ కుమార్ సిన్హా అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీతమ్మ సాగర్, సీతారామ ఎత్తిపోతల పథకం(ఎస్ఆర్ఎల్ఎస్) సిఫార్సు చేసింది. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా సాగునీటితో పాటు హైడ్రో పవర్ ఉత్పత్తిని కలిగి ఉండే బహుళ ప్రయోజనాల ప్రాజెక్టులకు అనుమతులు లభించడం గమనార్హం. ఈ సమావేశానికి నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శిరాహుల్ బొజ్జ, ఈఎన్‌సి జి.అనిల్ కుమార్, కొత్తగూడెం సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. సీతారా మ ప్రాజెక్టు ద్వారా 67.05 టిఎంసి నీటితో దాదాపు 7,87,000 ఎకరాల ఆయకట్టు, త్రాగునీటి అవసరాలు తీరనున్నాయి. పదకొం డు పంప్ హౌజ్‌ల ద్వారా,757 మెగావాట్ల విద్యుత్ లోడ్‌తో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు మేలు కలగనుంది. ఖమ్మం జిల్లాలోని సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు 67 టీఎంసీలు కేటాయింపులు, సీతమ్మ సాగర్ బ్యారేజ్ నిర్మాణానికి సాంకేతిక అనుమతులు మంజూరు కావడం రాష్ట్ర ప్రభుత్వ విజయమని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం ద్వారా ఖమ్మం జిల్లాలోని వేల ఎకరాల బీడు భూములు సస్యశ్యామలం కానున్నాయని ఆయన తెలిపారు. ఇందుకు నిరంతరం కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు అభినందనలు తెలియజేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 25-04-2025
2

## స్వయంభు ఏకశిలా సీతరామమందిరానికి మోటార్ పంపు సెట్టు అందించిన స్నేహ సొసైటి




టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

ఆలూర్ మండలం కల్లడి గ్రామ స్నేహ సొసైటీ యూత్ సంఘసభ్యులు,స్వగ్రామంలోవెలసిన స్వయంభు ఏకశిలా సీతారామమందిరానికి మోటర్ పంపు సెట్టును కొని,రామమందిర కమిటి సభ్యులకు అందించారు.ఈ సందర్భముగా స్నేహ సొసైటీ యూత్ సంఘం సభ్యులు మాట్లాడుతూ, తమ యూత్ సంఘం తరపున గతంలో పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ అందించానుమని,అలాగే చదువు ఎంత ముఖ్యమో విద్యార్థులకు ఆటలు కూడా అంతే ముఖ్యమని, పాఠశాల ఆవరణలో స్టేజికోసం తమవంతు సహాయం అందించి, గ్రామప్రజల మన్నలను పొంద తున్నామని తెలియజేశారు. భవిషత్తులో గ్రామా అభివృద్ధికొరకు మా సొసైటీ తరపున సహాయ సహాకారాలు ఉంటాయని తెలియజేశారు. కార్యక్రమంలో కల్లడి గ్రామ స్నేహసొసైటీ యూత్ సభ్యులు రాజు, వినోద్,రాకేష్, పుంజు మనీష్ గౌడ్ భారత్, గంగారాం,వినోద్ రాజేష్,ప్రణయ్,సందీప్, షఫీ, సుదీర్, ప్రీతం,రాకేష్, తదితరులు యున్నారు

## ఇండియన్ క్లాసికల్ డాన్స్ ఫెస్టివల్ - 2025కు ఆర్మూర్ చిన్నారి

### రేపు దుబాయ్ లోని హాబిటేట్ స్కూల్ అజమాన్ లో జరిగే ప్రదర్శనలో శ్రీయాన్షి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



అతి చిన్న వయసులోనే అంతర్జాతీయ నాట్య ప్రదర్శనకు నిజామాబాద్ జిల్లాకు చెందిన సదమస్తుల శ్రీయాన్షి ఎంపికై. చిన్ననాటి నుంచి క్లాసికల్ నృత్యం పై ఉన్న మక్కువను గుర్తించిన తల్లిదండ్రులు ఆమెను అందులో ప్రోత్సహించారు. ఆర్మూర్ లోని నటరాజ నృత్య నికేతన్ లో డాక్టర్ మృణాళిని వద్ద ఈ సాంప్రదాయ నృత్యంలో ఓనమాలు నేర్చుకున్న శ్రీయాన్షి విదేశాలలో తన నాట్య ప్రదర్శన ఇచ్చేందుకు ప్రాధాన్యత లభించింది.ఆర్మూర్ పట్టణానికి చెందిన ఫిజికల్ డైరెక్టర్, నిజామాబాద్ జిల్లా హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, సంధ్యారాణి దంపతుల కుమార్తె ఐన సదమస్తుల శ్రీయాన్షి ఈనెల 26న దుబాయ్ లోని హాబిటేట్ స్కూల్ అజమాన్ లో జరగబోయే ఇండియన్ క్లాసికల్ డాన్స్ ఫెస్టివల్ దుబాయ్ - 2025 సంవత్సరానికి గాను అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపికైంది. ఆర్మూర్ లోని నటరాజ నృత్య నికేతన్ లో డాక్టర్ మృణాళిని వద్ద ఈమె శిక్షణ పొందుతుందని శ్రీయాన్షి తల్లిదండ్రులు తెలిపారు. ఆర్మూర్ లోని మోడల్ స్కూల్లో ఇటీవలే ఏడవ తరగతి పూర్తి చేసిన శ్రీయాన్షి అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనడం పట్ల శ్రీయన్షి ని వారి కుటుంబ సభ్యులు తమ్ముడు శ్రీయాన్, నానమ్మ యశోద, అమ్మమ్మ, తాతయ్యలు రచ్చ లింగమ్మ, నారాయణ, మామయ్య రచ్చ మల్లేష్, సుష్మా, రచ్చ శ్రీనివాస్, పెద్దమ్మ పెదనాన్న శ్రీ సుధా శ్రీనివాస్, బాబాయ్ సదమస్తుల ప్రసాద్, లక్ష్మి, అశ్విన్, అత్తయ్య, మామయ్యలు చాట్ల జనార్ధన్, కవిత, శ్రేయాస్, దీక్షిత, పెంబర్తి జనార్ధన్, సుజాత, మనస్విని, తాతయ్య నానమ్మలు సదమస్తుల గంగాధర్, సదమస్తుల రమేష్, లక్ష్మి, కందుల నర్సయ్య, రామ హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా నిజామాబాద్ జిల్లా పేట సంఘం అధ్యక్షుడు టీ. విద్యాసాగర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్ రాజేష్, రాజేందర్, సురేందర్, శ్యామ్, నాగేష్, నరేందర్, సంతోష్ ఠాగూర్,స్నేహితులు నిశాంత్ రెడ్డి, భరత్, ప్రదీప్, పూర్ణ తదితరులు అభినందించారు.

## 29న పెన్షనర్ల ధర్నాను విజయవంతం చేయండి

### ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్మోహన్ రావు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే పెన్షనర్ల మహా ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల లోని పెన్షనర్స్ భవన్లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో అత్యధిక సంఖ్యలో పెన్షనర్లు హాజరుకావాలని కమిటీ తీర్మానం చేసింది. ప్రధానంగా గత సంవత్సరం పైగా రిటైర్ అయిన ఉద్యోగులకు ఎలాంటి పెన్షనరీ బెనిఫిట్ లు విడుదల చేయలేదని, దీని మూలంగా పెన్షనర్లు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు. పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని, పిఆర్సి నీ 60 శాతంతో ఫిట్మెంట్ ను ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, హెల్త్ స్కీమ్ ను పటిష్ట పరిచి నగదు రహిత వైద్యాన్ని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో అనుమతించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసమే మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మదన్మోహన్, డివిజన్ అధ్యక్షుడు హనుమాన్లు, ఉపాధ్యక్షులు నరేందర్, హమీదుద్దీన్, లావు వీరయ్య, దీన సుజానా, లక్ష్మీనారాయణ, లింగయ్య, బాబా గౌడ్, భట్టి గంగాధర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుత్తా అమిత్ రెడ్డి ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ అఫ్ వార్త చింతకాని



తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ని మర్యాద పూర్వ కంగా కలిసి, మండలంలో పాడి పరిశ్రమ అభివృద్ధి గురించి మాట్లాడిన కోపూరి పూర్ణయ్య, నాగుల వంచ సొసైటీ డైరెక్టర్ పర్చగాని లక్ష్మణ్.

## భూభారతితో నిర్ణీత గడువు లోపు భూ సమస్యలు పరిష్కారం

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### పహల్గామ్ మృతులకు నివాళులు అర్పించిన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిర్ణీత గడువు లోపు భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం దోహదపడుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. భూమి హక్కుల రికార్డులలో ఏవైనా లోటుపాట్లు, తప్పులు ఉంటే వాటిని సవరించు కునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ నూతన ఆర్.ఓ.ఆర్ - 2025 చట్టం వెసులుబాటు కల్పి స్తుందని అన్నారు. భీంగల్, వేల్పూర్ మండల కేంద్రాలలో భూభారతి చట్టంపై గురువారం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ముందుగా జమ్మూ కాశ్మీర్ పహల్గామ్లో ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారికి ఈ సదస్సులో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్., ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ధరణి రికార్డులను భూభారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసు కోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని,అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు.అప్పీలు చేసుకున్న సన్న చిన్నకారు,పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవ సాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని వివరించారు. ధరణిలో కొన్ని భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉండేది కాదని, అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తహసీల్దార్, ఆర్డీఓ లకు దరఖాస్తులు చేసుకుని సమస్యలు పరిష్కరించుకునేలా భూభారతి వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీఓలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. అర్హులైన రైతులు ఈ చట్టంపై అవగాహనను పెంపొందించుకుని, భూ సమస్యలు ఉంటే గ్రామ సభలలో అధికారులకు అర్జీలు అందించి పరిష్కరించుకోవాలని, ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సదస్సులో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, స్థానిక అధికారులు, మార్కెట్ కమిటీలు, సొసైటీల చైర్మన్లు, రైతులు పాల్గొన్నారు.

## వీర వనితల చరిత్రను మహిళా సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలి

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



దేశానికి ఎమర్జెన్సీ చీకటి పాలన విధించి, నిర్బంధించిన ఇందిరా గాంధీ చరిత్ర కాకుండా అహల్య భాయ్, ఝాన్సీ లక్ష్మిభాయ్, రాణి రుద్రమ్మ, జిజియా భాయ్ లాంటి వీర వనితల చరిత్రను మహిళా సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త పిలుపునిచ్చారు. ప్రగతి నగర్ మున్నూరు కాపు కల్యాణ మండపంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఇందూర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అహల్య భాయ్ హోల్కర్ త్రి శతబ్ది జయంతి ఉత్సవాలకు ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు భారత దేశంలోని మరాఠా మాల్వా రాజ్యానికి రాజమతగా హిందూ దేవాలయాల పునః నిర్మాణానికి, ఆధ్యాత్మిక సేవ రంగాలలో, మహిళలను చైతన్యం చేయడంలో అహల్య దేవి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. వందలాది దేవాలయాలు మరియు ధర్మశాలలను నిర్మించి 1780లో ప్రసిద్ధ కాశీ విశ్వనాథ ఆలయ పునరుద్ధరణ, మరమ్మత్తుకు అత్యంత కృషి చేసారన్నారు. అహల్య దేవి న్యాయ బద్ధమైన పాలన నిర్వహించడంలో ఖ్యాతిని సంపాదించిందన్నారు. తన ఏకైక కుమారుడిని మరణశిక్ష విధించడమే ఆమె న్యాయ పాలనకు నిదర్శనం అన్నారు. అహల్య దేవి పాలనలో పిల్లలు లేని వితంతువుల ఆస్తిని జప్తు చేసే సాంప్రదాయ చట్టాన్ని తొలగించడం, మహిళా రక్షణ దళాలు ఏర్పాటు సహా కొన్ని మైలురాయి నిర్ణయాలు కూడా తీసుకుందన్నారు. నేడు సమాజంలో హిందువుల పైన హిందూ దేవాలయాల పైన జరుగుతున్నా దాడులను హిందువులు అంతా సంఘటితమై ప్రతిఘటించాలన్నారు. కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదులు చేసిన మరణ కాండ ఆయనను కల్చివేసిందాన్నారు. తప్పకుండ దీనికి సమాధానం చెప్పి తీరుతామని పాకిస్తాన్ ఉగ్రవాధులను హెచ్చరించారు. బాధితులకు అండగా కేంద్ర ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు హనుమంత రావు, ప్రధానకార్యదర్శి సురేష్, జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ముఖ్య వక్త కల్పన, ఏబీవీపీ విభాగ్ ప్రముఖ్ రెంజర్ల నరేష్, రాజ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఛలో తాళ్ల రాంపూర్‌లో భాగంగా ఆర్మూర్ ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా

### గ్రామాభివృద్ధి కమిటీల ఆగడాలకు నిరసనగా

### అన్ని ప్రజాసంఘాలు పాల్గొనాలి

### కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకుడు కోయేడి నర్సింహులు గౌడ్ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తాళ్ల రాంపూర్ లో కల్లుగీత కార్మికులను సాంఘిక బహిష్కరణ చేసి గౌడ మహిళలను గుడిలో నుంచి గెంటివేసి, ఈత చెట్లను తగలబెట్టిన వీడిసిలపై కఠిన చర్యలు తీసుకోవాలని వీడీసీ వ్యవస్థను నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఛలో తాళ్లారాంపూర్ పిలుపులో భాగంగా శుక్రవారం ఆర్మూర్ ఆర్డీవో ఆఫీస్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని అన్ని కుల, వృత్తి, బీసీ, దళితగిరిజన ప్రజాసంఘాలు జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు కోయెడి నరసింహులు గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్మూర్, బాల్కొండ తదితర నియోజకవర్గాలలోని గ్రామాల్లో బడుగు, బలహీన దళిత వర్గాలపై వీడిసిల పెత్తనం రోజురోజుకీ పెరుగుతుందని, ఇక్కడ వీడీసీలు చెప్పిందే వేదం శాసనంల సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్నారని అన్నారు. ఎర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ లో 53 గౌడ కుటుంబాలను సాంఘిక బహిష్కరణ చేయడం, గౌడ మహిళలను గుడిలోకి రానివ్వకుండా అవమానించడం,వినడం లేదనే కక్షతో గీత, గౌడ కుటుంబాలకు ఆధారమైన ఈత చెట్లను తగలపెట్టడం లాంటి సంఘటన పై అందరు స్పందించి అధికారులకు, రాజకీయ ప్రతినిధులకు చెప్పినా ఇంతవరకు వీడీసీ సభ్యుల పై చర్యలు, నష్ట నివారణ, సమస్యను పరిష్కరించక పోవడం వారి నిర్లక్ష్య, చేతగానీ తనానికి నిదర్శనం అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా సమాంతర పాలన నడుపుతున్న వీడీసీ లను నిషేదించాలని, వీరి ఆగాడాలు, ఆరాచకాలను అరికడితేనే గ్రామాల్లో పని చేసుకుని బ్రతికే బడుగులు వృత్తి చేసుకునే బతికే వృత్తిదారులు చిన్న, చితక వ్యాపారులు సంతోషంగా ఉన్నంతలో తృప్తిగా జీవిస్తారని అన్నారు. లేనిపక్షంలో వీడీసీ కింద వీరి ఆగడాలకు బలైపోతారన్నారు. కాబట్టి వీడీసీ లు ఇలాంటి సంఘటనలకు పాల్పాడుకుండా ఉండాలంటే వీడీసీ వ్యవస్థ లేకుండా చెయ్యాలన్నారు. అందుకే అన్ని ప్రజాసంఘాలు ఐక్యమై వీడీసీ ల అంతం! ప్రజాసంఘాల పంతం!! అనే నినాదంతో చలో తాళ్ల రాంపూర్ పిలుపులో భాగంగా ఐక్య సంఘాల ఆధ్వర్యంలో ఆర్మూర్ ఆర్డిఓ ఆఫీస్ వద్ద ఉదయం 10 గంటలకు ధర్నా కార్యక్రమం చేపట్టేందుకు నిర్వహించామన్నారు. దీనికి అన్ని కుల, బీసీ, గిరిజన, దళిత రాజకీయ ప్రజాసంఘాలన్నీ హాజరైన విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కల్లుగీత సంఘ జిల్లా నాయకులు శ్రీరాంగౌడ్, ఊర్మిళ, సిదుగు శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## చదువులో ప్రతిభను కనబరుస్తూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



విద్యార్థిని విద్యార్థులు చదువులో ప్రతిభను కనబరుస్తూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణ రెడ్డి, తాజా మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజిత యాదవ్ లు అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలకేంద్రంలోని శ్రీ మాధవి పాఠశాలలో పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు జోయలుకాస్ ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమానికి ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణరెడ్డి,తాజా మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజితయాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాఠశాలలో 1వతరగతి నుండి 7వ తరగతి వరకు వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు జోయలుకాస్ వారు ప్రత్యేక బహు మతులను అందజేసి వారిని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.అనంతరం జోయలుకాస్ వారు మాట్లాడుతూ బంగారం కొనుగోలు చేసే వారు తగిన జాగ్రత్తలు తీసుకొని నాణ్యమైన బంగారం కొనుగోలు చేయాలని దళారుల వద్ద తక్కువ ధరకే బంగారం కొనుగోలు చేసి మోసపోకూడదని అన్నారు.జోయలుకాస్ లో లక్షన్నర రూపాయలతో బంగారం కొనుగోలు చేస్తే 1గ్రామ్ బంగారు లక్ష్మీ దేవి కాయిన్ ను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి సురేష్,ఉపాధ్యయురాళ్ళు,విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
25-04-2025
3

# అమరుల స్ఫూర్తితో మే డే జరుపుకుందాం

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య పిలుపు**

**జిల్లా కార్యాలయంలో మే డే పోస్టర్ల ఆవిష్కరణ**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అమరుల స్ఫూర్తితో మే డే జరుపుకుందాం అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమ్మయ్య పిలుపునిచ్చారు.ఈ సంద ర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో 139వ మేడేకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా ఓమయ్య మాట్లాడుతూ 1886 మే 1న అమెరికా చికాగో నగరంలో వేలాది మంది కార్మికులు 8 గంటల పని అమలు చేయాలని,పని భద్రతకై పోరాటం చేస్తుంటే అక్కడ ప్రభుత్వం విచక్షణా రహితంగా లాఠీ జార్జి చేసి కాల్పులు జరిపిన సందర్భంగా వందలాది మంది కార్మికులు తమ ప్రాణాలను బలిదానం చేయడం జరిగిందని, వారి స్ఫూర్తితో 8 గంటల పని, పని భద్రత తో పాటు పిఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనాలు చట్టం లాంటి అనేక చట్టాలను సాధించుకోవడం జరిగిందన్నారు. 105 సంవత్సరాలుగా భారత దేశంలో కార్మిక వర్గం మేడే స్ఫూర్తితో యూనియన్ల నిర్మించుకోవడంతో పాటు పై చట్టాలను సాధించు కోవడం జరిగిందని కానీ నేటి భారత ప్రభుత్వం ఆ చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మికులకు రక్షణ కవచం లాంటి చట్టాలను రద్దుచేసి యాజ మాన్యాలకు అను కూలంగా చట్టాలు చేస్తున్నారని, యూని యన్లు పెట్టు కునే ప్రాథమిక హక్కును నేటి కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని, అమరుల స్ఫూర్తితో భారత దేశంలో కార్మిక వర్గం రద్దయిన చట్టాలను సాధించు కోవ టానికి ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.ఈ నేపథ్యంలో మే ఒకటవ తేదీన నిర్వహించే మేడే ను జిల్లా కార్మిక వర్గం, ఏ ఐ టీ యూసీ అనుబంధ సంఘాల కార్మికులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జెండా ఆవిష్కరణలు చేసి, ప్రదర్శనలు నిర్వహించి, సభలు, సమావేశాలు జరపాలని పిలుపు నిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉ పాధ్యక్షుడు టి. చక్రపాణి,కార్యదర్శి పిన్నెల హనుమాన్లు, నాయకులు అంజలి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఆర్వి సంస్థల 6 నూతన కార్యాలయాలు ప్రారంభం




టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

పర్యాటక రంగంలో పాతిక సంవత్సరాల సుధీర్ఘ అనుభవంతో దేశంలోనే అగ్ర సంస్థల్లో ఒక్కటిగా నిలిచి వినియోగదారుల నమ్మకాన్ని చూరగొని మెరుగైన సేవలు అందిస్తున్న ఆర్వి టూర్స్ అండ్ ట్రావెల్స్ సంస్థను మరింత విస్తరింపజేసే దిశలో భాగంగా ఏప్రిల్ ఇరవై మూడవ తేదీన ఏకకాలంలో ఆంధ్రా,తెలంగాణ రాష్ట్రాల్లో నూతనంగా ఆరు కార్యాలయాలు ఘనంగా ప్రారంభించారు.ప్రజలకు కాశి,అమర్నాథ్, కేరళ లాంటి దేశీయ యాత్రలతో పాటు,దుబాయ్,సింగపూర్,యూరప్,ఆస్ట్రేలియా,టర్కీ వంటి అనేక విదేశీ యాత్రలకు భారీ ఆఫర్ లు,ప్రత్యేక డిస్కౌంట్ లు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతీ ఒక్కరు స్థానిక కార్యాలయాలకు వెళ్లి నచ్చిన యాత్రను ఎంచుకొని తక్కువ ధరలో చక్కటి యాత్రను అస్వాదించాలని కోరారు.

## పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లను విధుల్లోకి తీసుకోవాలి

**సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి**

**ఎమ్మెల్సీ మల్కా కొమురయ్యకు సమగ్ర శిక్ష ఉద్యోగుల వినతి**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లను విధుల్లోకి తీసుకోవడంతోపాటు విద్యాశాఖ లోని సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉ పాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కే. రాజు ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని ప్రగతి నగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపంలో జరిగిన ఓ కార్యక్రమంలో నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ ఉపాధ్యాయుల శాసనమండలి సభ్యులు మల్కా కొమురయ్యను సమగ్ర శిక్ష లోని పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, వారి సర్వీస్ ను వెంటనే రీ ఎంగేజ్ చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు సమ్మె విరమణ ఒప్పంద హామీలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ వినతిలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత నాది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, మహిళా కార్యదర్శి గంగామణి, బోధన్ డివిజన్ అధ్యక్షుడు యూసుఫ్ అలీ, సాంస్కృతిక కార్యదర్శి బాబు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, సంఘం నాయకులు అప్సర్, గంగాధర్, మోహన్, శ్రీనివాస్, మధుసూదన్, దశరథ్, సుమన్, నితిన్, రాజేశ్వర్, సునీత, అలివేలు మంగ, కవిత తదితరులు పాల్గొన్నారు.


## జాడి రాంచందర్ కుటుంబానికి అండగా ఆటో కార్మిక సేవా సమితి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని అంగడి బజార్ కు చెందిన జాడి రాంచందర్ కుటుంబానికి ఆటో కార్మిక సేవ సమితి అండగా నిలిచింది.గురువారం రాంచందర్ స్వగృహంలో సేవా సమితి చైర్మన్ నేరేళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో రాంచందర్ కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం,నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా సేవా సమితి చైర్మన్ నేరేళ్ల వెంకటేష్ మాట్లాడుతూ,రాంచందర్ కు గత నెల రోజుల కిందట హైబిపి తో బ్రెయిన్ లో రక్తస్రావం అయి,పక్షవాతం వలన కాలు చేయి పడిపోయిందని,దీంతో ముగ్గురు సంతానం ఉన్న రాంచందర్ కుటుంబం జీవనం ఉపాధిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.నిరుపేద కుటుంబాలకు ఆటో కార్మిక సేవా సమితి వెన్నంటి ఉంటూ,వారికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు,సేవాసమితికి అండగా ఉ ంటూ,సహకరిస్తున్న వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి వైస్ చైర్మన్లు సూరం శ్రీనివాస్,బుకాల సంతోష్ రెడ్డి,సతీష్,చొప్పించి లచ్చన్న, కోశాధి కారి గోశిక ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు దుర్గం రాజమల్లు, దుర్గం రవి లు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరైన మడుపల్లి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరైఆశీర్వదించిన ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉ పాధ్యక్షులుమడుపల్లి భాస్కర్.చింతకాని చెన్నకేశవ స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు మేనకోడలు వేమూరి శ్రీనివాసరావు-నాగమణి దంపతుల కుమార్తె నవ్య-అఖిల్ నిశ్చితార్థ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆశీర్వదించిన వారిలోచింతకాని చెన్నకేశవ స్వామి దేవాలయ క మిటీ చైర్మన్ ఎండవెల్లి శ్రీనివాసరావు,లగడపాటి శ్రీనివాసరావు,కూచిపూడి సతీష్, పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన నిజామాబాద్ రీజినల్ మేజర్ లీగ్ బేస్ బాల్




**విన్నర్ గా నిజామాబాద్ పైరేట్స్ సిరికొండ**

**రన్నరప్ గా జెడ్ పి హెచ్ ఎస్ తొర్లికొండ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



గత మూడు రోజులుగా జరిగిన నిజామాబాద్ రీజినల్ మేజర్ లీగ్ బేస్ బాల్ టోర్నీ విజయవంతంగా ముగిసింది. ఈనెల 21 నుండి 23 వరకు మినీ స్టేడియం ఆర్మూర్ క్రీడా మైదానంలో జరిగిన మేజర్ లీగ్ బేస్ బాల్ ఛాంపియన్ పోటీల్లో ఫైనల్ మ్యాచ్లో నిజామాబాద్ పైరేట్స్ (సత్యశోధక్ పాఠశాల సిరికొండ), జడ్.పి.హెచ్. ఎస్ తొర్లికొండ జట్టుపై విజయం సాధించి ఛాంపియన్ గా, ద్వితీయ స్థానం జడ్పిహెచ్ఎస్ తొర్లికొండ నిలిచి ఎమ్మెల్బీ కప్ ఇండియా హెడ్ ఇంచార్జ్ మిస్టర్ రియో చేతుల మీదుగా ట్రోఫీని, ప్రశంస పత్రాలు అందుకున్నారు. కర్ణాటక రాష్ట్రంలో జూన్ మొదటి వారం బెంగళూరులో జరగనున్న జాతీయ మేజర్ లీగ్ బేస్ బాల్ ఇండియా కప్ - 2025 పోటీలకు నిజామాబాద్ పైరేట్స్ జట్టు ఎంపికైనట్లు ఎమ్మెల్బీ మేనేజర్ సంకీర్త్ శెట్టి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ ప్రధానోపాధ్యాయుడు పుప్పాల లక్ష్మీనరసయ్య, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, జిల్లా సాఫ్ట్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, ఫిజికల్ డైరెక్టర్లు చిప్ప నవీన్, ఎం. సుజాత, లక్ష్మి, కోచ్ లు అనిల్, నరేష్, అనికేత్, మౌనిక, సంతోష్, నరేన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నాగులవంచలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని






మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు.నిర్వహించారు .రికార్డు లలో తప్పుల సవరణ ,వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, వారసత్వ భూములకు, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మెడిటేషన్ సాదా బయ్ నామాల క్రమ బద్దీకరణ, పట్టాదారు పాస్ పుస్తకాలు, అప్పీలు వ్యవస్థ ,రికార్డుల నకలు పొందడం ఎలా,రివిజన్ అధికారాలపై జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీ అవగాహన కల్పించారు.రైతుల అడిగిన పలు ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. రైతుల అనుమానాలను నివృత్తి చేశారు.రెవెన్యూ అధికారులు వచ్చిన రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్నాక్స్, నీటిని,మజ్జిగ అందించారు. కార్యక్రమంలో తాసిల్దార్ కూరపాటి అనంతరాజు, ఎండిఓ శ్రీనివాసరావు,ఏవో మానస ,అంబటి వెంకటేశ్వరరావు,గిర్దావర్లు జయ కృష్ణా, రఘు, ఏ ఈ ఓ కళ్యాణి,గ్రామ కార్యదర్శి బి. చిరంజీవి,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధా నోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,కొప్పుల గోవిందరావు, కూరపాటి కిషోర్, మడుపల్లి భాస్కర్ గౌడ్,కిలారిమనోహర్,కన్నబోయిన గోపి,బందెల నాగార్జున, ఏపూరి రవీంద్రబాబు, కంచుమర్తి రామకృష్ణ, దోసరి గోపాలరావు, చల్లా అచ్చయ్య, నూతలపాటి వెంకటేశ్వరరావు, ఆళ్ల రవీంద్ర, తోటకూర ప్రగతి, పరుసగాని సతీష్ ,వంకాయలపాటి సత్య నారాయణ,కోలేటి నాగేశ్వరరావు,నారపోగు కొండలరావు,వేల్పుల అనిల్ ,వివిధ శాఖల మండల అధికారులు ,వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## మే డే సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా విప్లవ సంఘాలు, విప్లవ ట్రేడ్ యూనియన్ లు, సింగరేణి కార్మిక సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టీయూసీ, సిఐటియు ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించి, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులను, ప్రభుత్వ ఆసుపత్రి రోగులను ఆదుకోవాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ గురువారం ప్రకటనలో కోరారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో రక్తం నిల్వలు లేకుండా పోతున్నాయని, దీంతో రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో వైద్యం పొందుతున్న తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు సుమారు 832 మంది రక్తం దొరకక మృత్యువుతో పోరాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని గర్భిణీ స్త్రీలకు, కిడ్నీ డయాలసిస్ రోగులకు, అత్యవసర ఆపరేషన్ గల వారికి, రక్తహీనత గల వారికి సైతం రక్తం లభించక తీవ్ర ఇబ్బందులు జరుగుతున్నారన్నారు. జిల్లాలో రక్తనిధి కేంద్రం మాత్రమే ప్రభుత్వ ఆసుపత్రికి తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా ఎలాంటి చార్జీలు లేకుండా రక్తాన్ని అందిస్తుందని తెలిపారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, కార్మిక సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు రక్తదాన శిబిరాలు నిర్వహించి, సేకరించిన రక్తాన్ని రెడ్ క్రాస్ సొసైటీకి అందజేయాలని కోరారు.

## జిల్లా టీజీఈజేఏసీ నూతన కార్యవర్గం ఎన్నిక

**టీజీఈజేఏసీ జిల్లా చైర్మెన్ గా గడియారం శ్రీహరి**

**ప్రధాన కార్యదర్శిగా వనజ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీఈజేఏసి) జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టీఎన్జీవో భవన్లో టీజీఈజేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లాలోని సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు సమావేశమై టీజీఈజేఏసీ జిల్లా నూతన చైర్మన్ గా గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి గా కే వనజ రెడ్డి లతో పాటు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి, వనజ రెడ్డి లు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉద్యోగులపై పెరుగుతున్న ఒత్తిళ్ళు, వాగ్దానాల అమలులో జాప్యం, ఆర్థిక సమస్యల నేపద్యంలో వివిధ తెలంగాణ ఉద్యోగుల, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్సనర్స్ సంఘాలు ఏకదాటిగా ముందుకు వచ్చి, టీజీఈజేఏసీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యోగ సంఘాల జేఏసి పోరాడినట్లే, మరల నేడు ఉద్యోగుల హక్కుల సాధనకు, ఆత్మ గౌరవాన్ని కాపాడుటకు ఈ కమిటి రాబోయే రోజుల్లో కృషి చేస్తుందని, అన్ని వర్గాల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తుందన్నారు. జిఓ నెంబర్ 317 బాధితుల సమస్యలను ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు, కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తమపై నమ్మకంతో చైర్మన్ గా ఎన్నుకున్న కమిటీ సభ్యులందరికీ న్యాయం చేస్తామని తెలుపుతూ, సంఘం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రధాన కార్యదర్శిగా కే శంకర్, కో చైర్మన్ లుగా జి చక్రపాణి, ఎల్ క్రిష్ణ,బి వెంకటేశ్వర్లు,ఏ సుభాష్,జి సుమిత్, పి సంజీవ్,ఏ రమేష్,డి వేణుగోపాల్,పి సత్తయ్య,బి ప్రభాకర్, శ్రీపతి బాపు రావు, పొన్న మల్లయ్య, దుర్గా ప్రసాద్,కేవిఎల్ఎన్ మూర్తి, రాజేశ్వర్, డిప్యూటీ చైర్మన్ లుగా భూముల రామ్మోహన్,ఏ సుధాకర్, వైస్ చైర్మన్ లుగా బి మోహన్,జి రాజ వేణు,చీపెల్లి బాపు , బి మనోజ్,ఎం జయ కృష్ణ, ఎస్ గంగాధర్, బి రవీందర్, ఎస్ కిషన్, ఎస్ బాలకిషన్ రావు, ఆర్ రవి కిరణ్, బి శ్రావణ్ కుమార్, ఏ సునీత, ఎన్ గోపాల్, మోసిన్ అహ్మద్, బి వెంకటరమణ, ఫైనాన్స్ కార్యదర్శిగా ఏ సతీష్ కుమార్, పబ్లిసిటీ కార్యదర్శిగా జే రాం కుమార్, కార్యదర్శులుగా తిరుపతి, వెంకటేశం లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని సింగరేణి కాలరీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కొరకు అడ్మిషన్లు ప్రారంభమైనవని పాఠశాల కరస్పాండెంట్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే పురుషోత్తం లు గురువారం సంయుక్త ప్రకటనలో కోరారు. ఏప్రిల్ 24 నుండి జూన్ 30 వరకు ప్రవేశాలు జరుగుతాయని, ఈ అవకాశాన్ని పట్టణ పరిసర ప్రాంతా సింగరేణి ఉద్యోగుల పిల్లలు, నిర్వాసిత ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు పాఠశాల పని వేళల్లో నేరుగా వచ్చి, ప్రవేశాలు పొందగలరని తెలిపారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
25-04-2025


# అర్హులకే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు మాత్రమే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. జిల్లాలోని బెల్లంపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికల్లో అవకతవకలు జరిగాయని, అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ ఎంసిపిఐయు ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఏవో కృష్ణ కు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంద్ర మహిళ పథకం పేర్ల జాబితాలో అర్హుల పేర్లు కాకుండా అనర్హుల పేర్లు వచ్చాయని, పారదర్శకత లేకుండా కొంతమంది అధికారులు సర్వే నిర్వహించారని ఆరోపించారు. కొంతమంది కాంగ్రెస్




నాయకులు ఏ పేరు చెప్తే ఆ పేర్లను మాత్రమే జాబితాలో పొందుపరచారని, దీని వల్ల నిజమైన అర్హులకు అన్యాయం జరిగిందని తెలిపారు. కూలీనాలీ చేసుకునే వారికి తప్ప సింగరేణి రిటైర్డ్ కార్మికులకు, వ్యవసాయ భూములు కలిగిన వారికి, సొంతిల్లు ఉన్న వారి పేర్లు సైతం లిస్టులో పొందుపరిచారని, కానీ ఎన్నో ఏళ్ల నుండి అద్దె ఇండ్లలో నివసిస్తున్న అర్హులైన పేదల పేర్లు మాత్రం జాబితాలో రాలేదని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అర్హుల పేర్లు కాకుండా అనర్హుల పేర్లు నమోదు చేసిన సర్వే అధికారులపై, అదేవిధంగా వారిపై ఒత్తిడి చేసి పేర్లు నమోదు చేసిన నాయకులపై సైతం శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజమైన అర్హులను ఎంపిక చేసి, వారి వద్ద నుండి సెల్ఫ్ డెకరేషన్ తీసుకొని, సంబంధిత అధికారులు ఎంక్వయిరీ చేసి, తప్పుడు సమాచారం అందించిన వారిపై తగిన చర్యలు తీసుకొని, భవిష్యత్తులో ఎటువంటి ప్రభుత్వ పథకాలు అర్హులు కాకుండా వారిపై అనర్హత వేటు వేయాలన్నారు. అప్పుడే నిజమైన అర్హులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పట్టణ మున్సిపల్ కార్యాలయంలో గురువారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగం సహకారంతో మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం సిబ్బంది మున్సిపల్ సిబ్బందికి ఎండల తీవ్రత పెరిగిన కారణంగా అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, డాటా ప్రాసెసింగ్ అధికారి డి శ్యాంబాబు, సిస్టం మేనేజర్ ఏ శిరీష్, మెడికల్ హెల్త్ అసిస్టెంట్ బి మధుసూదన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మతిలేని మతోన్మాదుల పీచమనచాలి

### బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పహల్గాం యాత్రికులపై విచక్షణ రహితంగా కాల్పులు జరిపి వారి మరణానికి కారకులైన మతి లేని పనిచేసిన మతోన్మాదుల పిచ మనచాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిఎస్పి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పహల్గాం మృతుల కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు.దేశ నిఘా వ్యవస్థలను పటిష్టం చేసి, భద్రత మార్చాలని సూచించారు. అదేవిధంగా ఈ ఘటనకు కారకులైన ముష్కరులు ప్రపంచంలో ఏ మూలన దాక్కున అంతమొందించాలని, మతోన్మాదులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదంతో అనగదొక్కాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్,మండల అధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్,నాయకులు ఐలేని రాజు లు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో ఉద్యోగ ధర్మాన్ని పాటించాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

కారుణ్య నియామకాలతో సింగరేణిలో ఉద్యోగం పొందిన నూతన కార్మికులు క్రమశిక్షణతో తమ ఉద్యోగ ధర్మాన్ని పాటించాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ సూచించారు. గురువారం స్థానిక జిఎం కార్యాలయంలో మెడికల్ ఇన్ వాలిడేషన్ కార్మిక వారసుడు ఒక్కరికి ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ఏరియాలో ఇప్పటివరకు 1973 మంది వారసులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని ప్రదేశాలు,భిన్నంగా ఉంటాయన్నారు. విధులకు గైర్హాజరైతే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశము ఉందని సూచించారు. కష్టపడి పని చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి జిఎం స్ట్రక్చరల్ కమిటీ సభ్యుడు సివి రమణ,సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్‌లు పాల్గొన్నారు.

## కళాశాల భవనం పై నుండి దూకి విద్యార్థిని మృతి



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్ లో గల సాంఘిక సంక్షేమ కళాశాలలో డిగ్రీ ద్వితీయ చదువుతున్న జంగంపల్లి లక్ష్మీ ప్రసన్న గురువారం కళాశాల భవనం నుండి పడి, మృతి చెందింది. జిల్లాలోని భీమిని మండలం జగ్గయ్యపేటకు చెందిన జంగంపల్లి గోపాల్ కుమార్తె లక్ష్మి ప్రసన్న మంచిర్యాల సాంఘిక సంక్షేమ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. గురువారం కళాశాల భవనం నుండి అనుమానాస్పద స్థితిలో కింద పడి ఉన్న విద్యార్థిని సిబ్బంది మంచిర్యాల ప్రభుత్వాసుపత్రి తరలించగా, చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి చెందింది. కాగా విద్యార్థిని మృతికి కళాశాల ప్రిన్సిపల్, కళాశాల సిబ్బంది, వాచ్మెన్ కారణమని విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నారు. విద్యార్థిని తండ్రి గోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని మంచిర్యాల ఏసిపి ప్రకాష్, మంచిర్యాల టౌన్ సిఐ ప్రమోద్ రావు లు తెలిపారు.

## వేసవిలో చేపల పెంపకంపై జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్ అవినాష్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

వేసవి వాతావరణ పరిస్థితులలో చేపల పెంపకంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్ అవినాష్ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు చేపల పెంపకాన్ని ప్రభావితం చేస్తాయని, జలాశ యాలలో నీటి మట్టము క్రమేపి తగ్గుతుందని, ఈ విషయమై మత్స్యకారుల సంఘాలు, సభ్యులు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. సంఘం పరిధిలో చెరువులు, కుంటలలో నీటి మట్టం తగ్గిన ఎడల త్వరగా చేపలు పట్టుకోవాలని, 2024-25 సంవత్సరానికి గాను లీసు (చెరువు రకం) చెల్లించి చేపలు పట్టుబడి చేయాలని తెలిపారు. జిల్లాలో అధికంగా వర్షాధార చెరువులు, కుంటలు ఉన్నాయని,చెరువులోని నీటి నాణ్యత, లోతు, విస్తీర్ణం, చేపల కదలికలు ప్రతి రోజు గమనించాలని, కొన్ని చేపలను పట్టి పెరుగుదల,రంగు,తోక,రెక్కల స్వభావము ఇతర లక్షణాలను పరిశీలించాలని,తేడా ఉన్నట్లయితే మత్స్యశాఖ అధికారి సలహాలు,సూచనలు తీసుకొని నివారణ, నియంత్రణ చర్యలు చేపట్టి ఆర్థిక నష్టాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. ఉదయం సమయంలో చెరువు పైభాగంలో చేపలు నోరు తెరుచుకొని తిరుగుతుంటే ప్రాణవాయువు కొరత ఉందని తెలుసుకొని చెరువులో నీరు పెట్టడం, పెద్దగా పెరిగిన చేపలను పట్టి విక్రయించాలని, తద్వారా చేపల సాంద్రత తగ్గడం వలన ప్రాణవాయువు కొరతను అధిగమించవచ్చని తెలిపారు. చెరువులో నీటి నాణ్యత తగ్గినప్పుడు సున్నాన్ని ఒక హెక్టారుకు 100 నుండి 250 కేజీల వరకు చల్లడంతో నాణ్యతతో పాటు ప్రాణవాయువు శాతం పెరిగి ఉదని సూచిక అదుపులో ఉంటుందని తెలిపారు.చెరువులో కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని,లేకపోతే రాత్రి సమయంలో అవి విడుదల చేసే కార్బన్-డై-ఆక్సైడ్ కారణంగా ప్రాణవాయువు కొరత ఏర్పడి చేపలు చనిపోయే ప్రమాదం ఉంటుందని, ఈ సందర్భంలో విషం కలిపారనే అపోహలను నమ్మకుండా నిజనిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. వ్యాధితో చేపలు చనిపోయిన వెంటనే వాటిని నీటి నుండి తొలగించి చెరువుకు దూరంగా కాల్చివేయాలని, భూమిలో పూడ్చి వేయాలని, వెంటనే సున్నాన్ని ఒక హెక్టారుకు 100 నుండి 250 కేజీల మోతాదులో చల్లాలని, ఇంకా అదుపులోకి రాకుంటే నీటి నాణ్యత పెంచే రసాయనాలు బికెసి (బెంజాల్ కొలియం క్లోరైడ్)ను ఒక హెక్టార్ కు ఒక లీటర్ చొప్పున నీటిలో కలిపి చెరువులో చల్లాలని, అయినప్పటికీ మార్పు లేకపోతే ఆంటీ బయోటిక్ మందులను సూచించిన మోతాదులో మేతతో పాటు కలిపి ఇవ్వాలని తెలిపారు.నీటిలో ప్రాణవాయువు పెంపొంది ంచేందుకు చెరువులోని నీటిని మోటార్ల ద్వారా రీసైక్లింగ్ చేసుకున్న ఎడల విష వాయువులు తగ్గి ప్రాణవాయువు శాతం పెరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మత్స్యశాఖ సంఘం పరిధిలోని 368 చెరువులు, కుంటలలో చేపల రక్షణకు సూచనలు పాటించి రాబడి పొందాలని తెలిపారు.

## కార్పొరేట్ జిఎం సుబ్బారావు సేవలు మరువలేనివి




**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సింగరేణికి సుదీర్ఘకాలం సేవలందించిన కార్పొరేట్ మెటీరియల్ ప్రొక్యూర్మెంట్ జిఎం మల్లెల సుబ్బారావు సింగరేణికి అందించిన సేవలు మరువలేనివని ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ కొనియాడారు.ఏప్రిల్ 30న పదవీ విరమణ పొందబోతున్న కార్పొరేట్ జిఎం (ఎంపీ) సుబ్బారావు గురువారం ఏరియాలో పర్యటించగా,ఏరియా జిఎం కార్యాలయంలో ఆయనను ఏరియా జిఎం జి దేవేందర్,ఏరియా ఉన్నత అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువతో ఘనంగా సన్మానించి,జ్ఞాపికను,మొక్కను అందజేశారు. అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని తెలిపారు. పదవి విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్పొరేట్ జిఎం సుబ్బారావు సింగరేణికి 42 సంవత్సరాల సుదీర్ఘకాలం సేవలందించారని, ఆయన సింగరేణిలోని అన్ని ఏరియాలలో చాలా అనుభవం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా రక్షణాధికారి ఎం రవీందర్, ఐఇడి డిజిఎం రాజన్న, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థిని మృతికి కారకులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



విద్యార్థిని లక్ష్మీ ప్రసన్న మృతికి కారణమైన సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, వాచ్మెన్, సిబ్బందిపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్ లో గల సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జంగపల్లి లక్ష్మీప్రసన్న గురువారం భవనం పై నుండి దూకి ఆత్మహత్య మృతి చెందిందని, దీనిపై విద్యార్థి సంఘంగా వివరాలు తెలుసుకునేందుకు కళాశాలకు వెళ్ళగా, అనుమతి ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. విద్యార్థిని తల్లిదండ్రులకు ఫోన్ చేసి వారి కుమార్తె బాత్రూం లో పడిపోయిందని చెప్పి ప్రభుత్వాసుపత్రికి తీసుకురావడం జరిగిందని, బాత్రూంలో పడితే చనిపోయిన పరిస్థితి ఉంటుందా అని అనుమానం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు, ఆర్సి, జోనల్ అధికారి, కలెక్టర్ ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు. ఇప్పటికైనా ఈ సంఘటనపై విచారణ జరిపి, సంబంధిత కళాశాల సిబ్బంది, ప్రిన్సిపాల్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థిని కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించి, విద్యార్థిని కుటుంబానికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన ఎ వీరయ్య ను జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయ స్థానంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# రైతుల భూముల శాశ్వత పరిష్కారానికే భూభారతి చట్టం

### రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా భూభారతి చట్టం రూపకల్పన

### ప్రభుత్వ భూములను రక్షించాలి

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

### ధరణి పోర్టల్ పోయింది రైతుల దరిద్రం పోయింది

### ఎమ్మెల్యే మందుల సామేల్

**టైమ్స్ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)**

తుంగతుర్తి లోని స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో భూభారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ లు మాట్లాడుతూహౌ పరైతులకు శాశ్వత పరిష్కారం కొరకే ఈ భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తెచ్చింది అన్నారు. ప్రతి రైతు సమస్యను క్షేత్రస్థాయిలో పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తామని సూచించారు. ముందుగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగు మండలాలను ఎంచుకొని భూభారతి చట్టాన్ని అమలులోకి తెచ్చే విధంగా ప్రణాళికలు చేపడుతున్నామన్నారు. గతంలో వచ్చిన సమస్యలను పరిశీలించే విషయంలో, రైతులకు ముందుగా నోటీసులు ఇస్తామన్నారు. గ్రామాలలో భూ సమస్యలు లేకుండా అధికారులు వచ్చి పరిష్కరిస్తారని కలెక్టర్ నందలాల్ పవర్ అన్నారు. గతంలో ఉన్న ధరణి పోర్టల్ రైతులకు ఒక దరిద్రమైన పోర్టల్ గా మారిందని ఎమ్మెల్యే అన్నారు.హౌఅన్నదమ్ముల మధ్య, పచ్చని కుటుంబాల మధ్య చిచ్చు పెట్టి ఎలాంటి భూ పరిష్కారం చేయకుండా ఇబ్బందులు పెట్టిందే ధరణి పోర్టల్. గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఏడు లక్షల కోట్ల రూపాయలను అప్పు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగ పాలు చేయలేదా అన్నారు.కానీ ప్రస్తుత ప్రభుత్వం రైతులకు మేలు కలిగే భూ భారతి చట్టాన్ని ఇచ్చారు. ఈ చట్టంలో మండల రెవెన్యూ అధికారి తో పాటు ఆర్డిఓ, జిల్లా కలెక్టర్లకు పూర్తి అధికారాలను కట్టబెట్టారు. గృహ జ్యోతి పథకం ద్వారా 2 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం తో పాటు ప్రజలకు ఉపయోగపడే మరెన్నో పథకాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గానికి 296 కోట్లు రూపాయలు తెచ్చి అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుండే విధంగా చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఆర్డీవో, తుంగతుర్తి ఎమ్మార్వో దయానందం, ఎంపీడీవో శేషు శర్మ, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, డిసిసిబి చైర్మన్ గుడిపాటి సైదులు, తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
25-04-2025



# పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఖాళీ

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డికి మద్దతుగా పార్టీలో చేరిన నాయకులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

గాంధీభవన్ లో టిపిసిసీ చీఫ్ సమక్షంలో పార్టీలోకి డా.పొనుగోటి సోమేశ్వర్ రావు పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి క్యూ కడుతున్నారు. అందులో భాగంగా ఈ రోజు గాంధీ భవన్‌లో టిపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ చైర్మెన్, నియోజకవర్గ స్థాయి నాయకుడు డా.పొనుగోటి సోమేశ్వర్ రావు ఆధ్వర్యంలో సుమారు 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి టీపీసీసీ చీఫ్ బి. మహేష్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులలో తొర్రూరు మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్, రాయపర్తి మాజీ ఎంపిపి కంజర్ల ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీలు సొమ్లు నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ జాటోత్ సురేష్ నాయక్, రాజేందర్, భోజ్యా, బానోత్ శ్రీను, జాతోత్ నరేష్, పద్మా యకేందర్, రవి నాయక్, కృష్ణ మూర్తి, నరసింహ నాయక్, మైనారిటీ నాయకులు ఎం.డి. అన్వర్, యూత్ నుంచి వీరమనేని రాజు, గుగులోతు అశోక్, నెహ్రూ నాయక్, మహిళా విభాగం నుంచి కేతావత్ అనుజా, దారవత్ అనిత, విమల తదితరులు వున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు క్లీన్ స్వీప్ చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ .మా అత్త కోడళ్ళ ను తక్కువ అంచనా వేసి మాజీ మంత్రి ఎర్రబెల్లి ఇంకా.ఏదో ఆశతో ఉన్నారని, వారు ఆశలు వదులుకుంటే వారికే మంచిదని చెప్పారు. ఈ చేరికలు ఇంకా.కొనసాగుతాయని, ఇంకా చాలా మంది నాయకులు రావడానికి సిద్ధంగా ఉన్నారు అన్నారు. బిఆర్ఎస్ పనితీరు నచ్చక పోవడముతో కాంగ్రెస్ లో చేరాను బి డాక్టర్ పొను గోటి సోమేశ్వరరావు పాలకుర్తి నియోజకవర్గం లో గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘోర పరాజయం పాలైనప్పటికీ. పాలకుర్తి నియోజక వర్గం నాయకుడు ఎలాంటి సమీక్షలు నిర్వహించకుండా, కనీసం బిఆర్ ఎస్ పార్టీ సంస్థ గత నిర్మాణం చేపట్టకుండా, గ్రామాల, మండలాల్లోని కార్య కర్తలను నిరుత్సాహ పరిచే రీతిలో వ్యవహరించడంతో విసుగు చెందాను. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో భాగ స్వాములు కావాలని, సేవా దృక్పథంతో అమెరికా నుంచి వచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి పాలకుర్తి నియోజక వర్గంలో అఖండ మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి నిర్ణయించుకున్నాను. వారి సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని భావించి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. నాతో పాటుగా పార్టీలో చేరిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో పాలకుర్తి నుండి తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ





## హన్వీ జన్మదినం సందర్భంగా పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

నిరుపేదలకు ఎల్లప్పుడూ ప్రజా సేవా వెల్ఫేర్ సొసైటీ అండగా ఉంటూ, సహాయం అందిస్తుందని సొసైటీ వ్యవస్థాపక ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్ లు తెలిపారు. అండ్లూరి సింధూజ,సురేష్ దంపుతుల కుమార్తె హాన్వి జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని జంగంపల్లి ఓదెలు, కొత్తపల్లి రాజక్క ఇరువురు పేద కుటుంబాలకు నిత్యవసరకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు ప్రభుదేవ్, రాజ్ కుమార్ లు మాట్లాడుతూ, కొత్తపల్లి రాజక్క భర్త అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, జంగంపల్లి ఓదెలు ఆర్థిక పరిస్థితి బాగాలేక కటిక పేదరికంలో వారి కుటుంబ సభ్యులు జీవిస్తున్నారని తెలిపారు. హాన్వి పుట్టినరోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు నిరుపేదలకు నిత్యవసరకులు అందజేయడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి హాన్వి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ వారి పెళ్లి రోజు, పుట్టినరోజు వేడుకల సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పెళ్లి రోజు,పుట్టినరోజు వేడుకలు ఉన్నప్పుడు తమ సొసైటీ సంప్రదిస్తే వారి వంతుగా, తామే పేద ప్రజలకు సహాయం చేస్తామని తెలిపారు. దేశంలో ఎంతోమంది ఆకలితో అలమటించి పోతు న్నారని, వారందరికీ మనమంతా కలిసి ఆహారం పెట్టి, దేశంలో ఆకలి మరణం లేకుండా చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని సహకరించిన హాని తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు సొసైటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సొసైటీ సభ్యులు జావిద్ పాషా, లోబో, చింటూ, చందు, సంజయ్, రాజ్ కుమార్, సాయి తేజ లు పాల్గొన్నారు.

# బీజేపి నాయకుల ఆధ్వర్యంలో గాంధారి లో దిష్టిబొమ్మ దగ్ధం



టైమ్స్ ఆఫ్ వార్త- గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని గురువారం రోజు బిజెపి జిల్లా సీనియర్ నాయకులు సాయిబాబ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ..మొన్న జరిగిన ఉగ్రదాడిలో హిందువుల యొక్క పేర్లను ఐడి కార్డులను చూసి తీవ్రతి తీవ్రంగా దాడి చేయడన్ని ఖండిస్తున్నాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మ శాంతించాలని ప్రార్థిస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు జువ్వాడి శ్రీకాంత్, మధుసూదన్, హుస్సెన్, గంగి రమేష్, సాయగౌడ్, తూరుపు రాజశేఖర్, సాయిలు, సంజీవ్,సాయిలు,రవి,రాహుల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య, నారాయణ పేరుతో అడ్మిషన్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## ఎల్. ఎస్. ఓ.. ఏ.ఐ.ఎస్.ఎఫ్. విద్యార్థి సంఘం నాయకుల డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ మండల విద్యాశాఖ అధికారి కి ఎల్ ఎస్ ఓ, ఏ ఐ ఎస్ ఎఫ్, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ బాన్సువాడ పట్టణంలో గల శ్రీ చైతన్య ,బుడిమి ఎక్స్ రోడ్ లో నారాయణ పేరుతో అడ్మిషన్ నిర్వహిస్తున్నటువంటి వారిపైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసి అడ్మిషన్ నిర్వహిస్తున్నటువంటి వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకొని వారి పైన క్రిమినల్ కేసులో పెట్టాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ జీవన్ నాయక్, ఏఐఎస్ఎఫ్ బాన్సువాడ కన్వీనర్ సుమన్ నాయక్,అదే విధంగా లక్ష్మణ్ ,వికాస్,సంతోష్,వివిధ నాయకులు, పాల్గొన్నారు.

# ఘనంగా బాన్సువాడ ఎస్ఆర్ఎన్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

బాన్సువాడ ఎస్ ఆర్ ఎన్ కె డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు,మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ,పోచారం సురేందర్ రెడ్డి ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర కాంత్ రెడ్డి. వారితో పాటు కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన,కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ,కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ,బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి,బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ,ఆర్మూర్ ఆర్డి ఓ రాజగౌడ్ ,కాలేజి స్థల ధాత కీర్తి శేషులు శ్రీ రామ్ నారాయణ్ కేడియా మనుమడు రోహిత్ కేడియా ,ఎస్ ఆర్ ఎన్ కె డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల స్వామి నియోజకవర్గ నాయకులు,ప్రజాప్రతినిధులు,ఎస్ ఆర్ ఎన్ కె డిగ్రీ కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థిని, విద్యార్థులు,సి డి సి కమిటీ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి పూర్తి ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఉచితంగా అందించేందుకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్మెంట్ (టాస్క్) ద్వారా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారి సంతోష్,టాస్క్ ఆర్సి మేనేజర్ జి సాయి కుమార్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 30 రోజుల పాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించి వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి జావా, పైథాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్ (ఎఅండ్ఆర్), ఇంటర్వ్యూ నైపుణ్యాలలో శిక్షణ అందించడం జరుగుతుందని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలని, డిగ్రీ, డిప్లొమా, బిటెక్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం నైపుణ్యత గల అభ్యర్థులకు ఉపాధి అవకాశానికి సహాయం అందించబడుతుందని తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 25వ తేదీ లోగా తమ వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఈ నెల 28వ తేదీన శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బాన్సువాడ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ టీచర్స్ కాలనీలోని లయన్స్ భవన్లో లయన్స్ క్లబ్ సభ్యుల జనరల్ బాడి మీటింగ్ గురువారం జరిగింది. గత రెండు సంవత్సరాలు, ప్రస్తుత సంవత్సరం అధ్యక్షులు బెస్ట్ అధ్యక్షులుగా అవార్డ్ పొందిన డా" దుద్దాల అంజిరెడ్డి ,సెక్రటరీ కాచం శ్రీనివాస్ ఆధ్వర్యంలో 2025-26 లయనిస్టిక్ ఇయర్ కి నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. గత మూడు సంవత్సరాల నుండి ట్రెజరర్ గా సేవాలందించి బెస్ట్ ట్రెజరర్ అవార్డ్ తీసుకున్న బెజగం వెంకటరమణ టీచర్ దేశాయిపేట్ ని అధ్యక్షులుగా,బునేకర్ గణేష్ సప్తగిరి సెలెక్షన్స్ బాన్సువాడ ని ట్రెజరర్గా,ఖాలిద్ లయన్స్ ఆప్టికల్ ప్రోప్రైటర్ ని సెక్రెటరీ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ లయన్స్ సభ్యులు ఆర్.హన్మంత్ రావు ,అడ్వొకేట్ లక్ష్మారెడ్డి ,డా"జీవన్ రెడ్డి ,పిట్ల శ్రీధర్ ,మాజీ ఎంపీపీ బునేకర్ ప్రకాష్ ,మెడికాల్ శ్రీనివాస్ రెడ్డి ,తాటి రాము సేట్,బెజగం భాస్కర్ , తదితరులు, పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం చందూర్ మండల కేంద్రంలోని సద్గురు సాయి ఫంక్షన్ హాల్లో చందూర్ సొసైటీ అధ్యక్షులు అశోక్ మేనకోడలు, ప్యారం అనిత -చిన్న గంగారాం ల కుమార్తె అర్చన వివాహానికి హాజరై నూతన వధూవరులు అర్చన - శ్రావణ్ యాదవ్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ వివాహ వేడుకలో చందూర్ మండల నాయకులు,ప్రజాప్రతినిధులు పోచారం భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
25-04-2025


# ప్రమాదాలకు నిలయంగా మారిన పెద్దగుట్ట రోడ్డు

- నాగ్లూర్ టు సిద్ధాపూర్ రోడ్డుపై ప్రయాణం నరకయాతన
- ఏళ్ల తరబడిను అభివృద్ధికి నోచుకోని రోడ్డు
- రెండు నియోజకవర్గాలకు సరిహద్దుల్లో ఉండడమే రోడ్డుకు శాపం

టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి

కామారెడ్డి జిల్లాలోని గాంధారి మండలంలోని నాగ్లూర్ నుండి సిద్దాపూర్ మధ్యలో ఉన్న బీట్ రోడ్డు అద్వానంగా మారింది. ఎల్లారెడ్డి మరియు బాన్సువాడ నియోజకవర్గాల సరిహద్దుల నుండి ప్రముఖ దర్గా పెద్దగుట్ట కు వెళుతున్న ఈ ప్రధాన అర్వదారి ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోకుండా ఆనవాలు కోల్పోతుంది. ఈ దారి గుండా సుదూర ప్రదేశాల నుండి వేల సంఖ్యలో భక్తులు పెద్దగుట్ట దర్గాకు వెళుతుంటారు. గాంధారి నుండి పెద్దగుట్టకు అటువైపు ఉన్న గ్రామాలకు వెళ్లే ఈ రోడ్డు నాగ్లూర్ సిద్ధాపూర్ తాండ మధ్యలో గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. రెండు నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు కానీ అధికారులు పట్టించుకోకపోవడంతో రోడ్డు అభివృద్ధికి నోచుకోవడం లేదని సమీప గ్రామాల ప్రజలు అంటున్నారు. ఈ రోడ్డు గుంతల మాయం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి . గాంధారి నుండి నాగ్లూర్ మీదుగా బడాపహడ్, వర్ని వెళ్లే ఈ రహదారి పై నిత్యం వేల వాహనాలు వెళుతుంటాయి. రోడ్డు మొత్తం గుంతల మయమై కంకర తేలడంతో వాహనాల టైర్లు పంచర్లు అవుతుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారి నిజామాబాద్, కామారెడ్డి జిల్లా సరిహద్దు లో ఉండడం వల్ల అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రిపూట ఈ రోడ్డు వెంట వెళ్లాలంటే జనాలు జంకుతున్నారు. భీముని గుట్ట దగ్గర ఉన్న సిమెంట్ రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రాణాలు వారి చేతిలో పెట్టుకొని ప్రయాణాలు చేస్తున్నారు. ఇక్కడ రోడ్డు వెడల్పు తక్కువగా ఉండడంతో పాటు రోడ్డుకు రెండు వైపులా మొరం లేకపోవడంతో కోతలకు గురైంది. ఒక వాహనం వెళ్లే వరకు మరో వాహనముకు దారి ఉండదు, సిమెంట్ రోడ్డు కు సైడ్ మొరం వేయకపోవడం వల్ల మరో వాహనం వెళ్లే అవకాశం ఉండదని స్థానికులు తెలిపారు. ఈ రోడ్డుపై ప్రయాణం నరకయాతని అని వాపోతున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మత్తు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.





## ఉగ్రదాడికి నిరసనగా హిందూ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన, కొవ్వొత్తుల ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

జమ్మూ కాశ్మీర్లోని పావల్గా వ్ ప్రాంతంలో హిందువులపై జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ బాన్సువాడ హిందూ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం పెద్ద హనుమాన్ మందిరం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కాగడాల ప్రదర్శన కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఉగ్రదానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదించారు. అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఉగ్రదాడిలో ప్రాణాలర్పించిన హిందూ బంధువుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదుల హిందువులపై దాడి చేయడం హేయమైన చర్య అని తెలిపారు కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యత కుటుంబాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు అలాగే ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ కుల సంఘాల ఐక్యవేదిక బాన్సువాడ ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు వ్యాపారస్తులు యువకులు హిందూ బంధువులందరూ భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ అశోక్ తమ బలగంతో భారీ బంధ బస్సు ఏర్పాటు చేశారు. స్పెషల్ పోలీస్ పార్టీ సహకారం తీసుకున్నారు.




## రాజీవ్ యువ వికాస్ పథకం లబ్ధిదారులు దరఖాస్తులను మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలి

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో రాజీవ్ యువ వికాస పథకం కొరకు ఆన్లైన్ లో అప్లై చేసుకున్న లబ్ధిదారులు తమ దరఖాస్తు ఫారాలను వెంటనే బాన్సువాడ మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని కమిషనర్ శ్రీహరి రాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్లైన్లో దరఖాస్తుల సమర్పించిన వారే తమ ఫారాలను తీసుకురావాలని కోరారు. దరఖాస్తు ఫారాలను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. అనంతరం సమర్పించిన దరఖాస్తులను తిరిగి తర్వాత పరిశీలిస్తామని వారు పేర్కొన్నారు. రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తులు సమర్పించిన లబ్ధిదారులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పెద్ద మల్లారెడ్డిలో ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ పై అవగాహన, శిక్షణ కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు పెద్దమల్లారెడ్డి శాఖ ఆధ్వర్యంలో %జు దీూూు% (ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ బ్యాంకింగ్ వల్ల కలిగే ప్రయోజనాలు, సురక్షిత లావాదేవీల ప్రాముఖ్యత గురించి కస్టమర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ యొక్క ప్రయోజనాలు మరియు ఉపయోగాలను కస్టమర్లకు వివరించారు.ఆన్లైన్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ఎలా పనిచేస్తాయి అని వివరించడం జరిగింది. ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలను ఎలా చేయాలని, ఇ-బ్యాంకింగ్ మోసాలను ఎలా నివారించాలి, ఆన్లైన్ బ్యాంకింగ్తో ముడిపడి ఉన్న ఆర్థిక అక్షరాస్యత



మరియు సంభావ్య నష్టాల గురించి అవగాహన పెంచడం ఈ కార్యక్రమం లక్ష్యం.అదే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఎజెండా అని, ప్రతి ఒక్కరూ తప్పకుండా ఇన్సూరెన్స్ చేసుకోవాలని నిర్వాకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కె




కృష్ణ ప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ టి శ్రావణ్ కుమార్, ఆర్బిఐ అధికారులు రమణ, హర్ష, ఎఫ్ డి ఎల్ సి మేనేజర్ మురళీ మోహన్ పాల్గొన్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ మగ్గిడిలో వాలీబాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

మగిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరం ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిత, వీడీసీ సభ్యులు తౌడిశెట్టి సుమన్, నర్సారెడ్డి, అశోక్ ప్రారంభించారు. ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఈనెల 24 నుంచి మగ్గిడి పాఠశాల క్రీడా మైదానంలో 15 రోజులపాటు వేసవి వాలీబాల్ శిక్షణ ఉంటుందని పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు మధుసూదన్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారులకు ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

2024 – 25 సంవత్సరంలో నిజామాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయస్థాయి కబడ్డీ టోర్నమెంట్లలో ప్రాతినిధ్యం వహించిన సందర్భంగా నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ముప్కాల్ లోని మణికంఠ ఫంక్షన్ హాల్ లో కార్యవర్గ సమావేశం జరిగింది. ఇందులో భాగంగా క్రీడల అభివృద్ధి కోసం, ఇంతకు ముందు జరిగిన క్రీడ పోటీలు, రాబోయే రాష్ట్రస్థాయి పోటీల, నిజామాబాద్ జిల్లా కబడ్డీ టెక్నికల్ అఫిషియల్ బోర్డ్, తదితర అంశాల గురించి చర్చించారు. ఇందులో భాగంగా 2024 – 2025 సంవత్సరంలో నిజామాబాద్ జిల్లా నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన సాయిలు, అనిల్, శాన్వి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఆంధ్యాల లింగయ్య, ప్రధాన కార్యదర్శి కే. గంగాధర్ రెడ్డి, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ ఎన్. అంజయ్య, ఉపాధ్యక్షులు సుబ్బారావు, శ్రావణ్, గంగారెడ్డి, హైదర్ అలీ, జాయింట్ సెక్రటరీ జైడి రాజ్ కుమార్ ( రాజేశ్వర్), ప్రశాంత్, రాజేందర్, అనురాధ, గంగాధర్, హరిచరణ్, వినోద్, సంతోష్, జ్యోతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నరసింహస్వామి ఆలయంలో చోరీకి విఫలయత్నం..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామ శివారులో గల శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి విఫలయత్నం చేశారు.. ఆలయంలో గల హుండీని ధ్వంసం చేయగా హుండీలో ఎలాంటి నగదు లేకపోవడంతో ఆలయ కార్యాలయంలోని బీరువాలను ధ్వంసం చేసి అందులోని వస్తువులు, రికార్డు పుస్తకాలను చిందవందరగా పారేశారు. ఈచోరీ ఘటనలో ఎలాంటి నగదు, ఆభరణాల చోరీ జరగలేదనిఆలయ ఈఓ నాయికం రాములు తెలిపారు.ఈ ఆలయంలో గతంలో ఇదే మాదిరిగా పలు మార్లు దొంగతనాలు జరిగాయి. ఈ సారి కూడా పాత నేరస్తులే ఈచర్యకు పాల్పడి వుంటారని బావిస్తున్నారు.ఆలయ ఈవో రాములు ఈ విషయమై ఎడపల్లి పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై వంశీ కృష్ణారెడ్డి ఆలయానికి వచ్చి చోరీ జరిగిన తీరును పరివీలించారు. క్లూస్ టీం ఆనవాళ్లు సేకరించారు.ఆలయ ఈవో పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ఎడపల్లి మండల అధ్యక్షుడు శ్రీరాం...



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

27న ఛలో వరంగల్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఎడపల్లిలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దేరేడి శ్రీరాం,మాజీ ఎంపీపీ శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. ఎడపల్లిలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు శ్రీరాం ఆద్వర్యంలో మండల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.పార్టీ ఆవిర్భవించి 25వసంతాలు పూర్తి చేసుకున్న సంధర్భంగా మండలంలో నుండి అన్ని గ్రామాల నుండి పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున కెసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించే రజతోత్సవ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు దీనికి గాను ఒక్కో గ్రామానికి ఒక్కో మండల నాయకులకు ఇంచార్జి అప్పగించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, బిఆరెస్ నాయకులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## రాజమాతను ఆదర్శంగా తీసుకొని మహిళలు సమసమాజ నిర్మాణంతో పాలుపంచుకోవాలి

### ఉపాధ్యాయ సమస్యల పై పోరాటం కొనసాగిస్తా, ప్రణాళికతో ముందుకు వెళ్తా

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




రాజ మాతను ఆదర్శంగా తీసుకొని మహిళలు సమసమాజ నిర్మాణంతో పాలుపంచుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్ )ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రగతి నగర్ లో గల మున్నూరు కాపు కళ్యాణ మండపంలో రాజ మాత అహల్యా బాయి హెూల్కర్ జయంతి కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కానుగంటి హనుమంత రావు, నవ సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ తాజామాత ఆదర్శంగా తీసుకొని మహిళలందరూ సమసమాజ నిర్మాణంతో పాలుపంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయ సమస్యలు అన్నిటి మీద పోరాటం కొనసాగిస్తామని, త్వరలో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి ఒక ప్రణాళిక ద్వారా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పార్సి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భట్టు బద్రీనాథ్, రాష్ట్ర బాద్యులు, జిల్లా బాద్యులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
25-04-2025


# కాంగ్రెస్ నాయకులరా.. ఖబడ్దార్..!

**మీ మోసపు నైజం ప్రజలకు తెలిసిపోయింది**
**16 నెలల పాలనలో**
**16 పనులు కూడా చేయలేదు**
**తెలంగాణ ప్రజలకు శ్రీరామ రక్షగా నిలబడేది**
**గులాబీ జెండా, బీఆర్ఎస్ పార్టీనే**
**రజతోత్సవ సభకు**
**భారీ ఎత్తున ప్రజలు తరలిరండి**
**ఎల్కతుర్తి లోని బీఆర్ఎస్ రజతోత్సవ సభ**
**ప్రాంగణాన్ని పరిశీలించిన**
**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీది చేతగాని ప్రభుత్వమని తేటతెల్లమైందని, 16 నెలల పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల కోసం కనీసం 16 పనులు చేయలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకులరా... ఖబడ్దార్..! మీ మోసపు నైజం ప్రజలకు తెలిసిపోయిందని హెచ్చరించారు. పార్టీ నాయకులతో కలిసి ఎల్కతుర్తిలో జరగబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ప్రాంగణంలో ఏర్పాట్లను ఎమ్మెల్సీ కవిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... తెలంగాణ బాగుండాలని బీఆర్ఎస్ నాయకులు అనుకుంటారని, కానీ ఓట్లు బాగా రావాలని కోరునేది కాంగ్రెస్, బీజేపీ నాయకులు అని తెలిపారు. ఆ రెండు పార్టీలు ప్రజల మధ్య చీలిక తీసుకొచ్చి ఓట్లు పొందే ప్రయత్నం చేస్తాయనీ విమర్శించారు. రజతోత్సవం ఎందుకు చేసుకుంటున్నారని కొంత మంది వెకిలి మాటలు మాట్లాడుతున్నారనీ తప్పు పట్టారు. దేశానికే సేవలు అందించడానికి బీఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెందాము, పరిణితి చెందడం ప్రకృతి ధర్మం, టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా మారిందంటే అది ప్రజల కోరుకున్న రెవల్యూషన్, కాంగ్రెస్ నాయకులు అవాకులు చెవాకులు, పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోము, కాంగ్రెస్ నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఓర్వలేని కాంగ్రెస్ నేతలు మాట్లాడే మాటలను ప్రజలు క్షమించబోరని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల విజయాన్ని ప్రపంచానికి చాటడానికే బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. తెలంగాణ అస్తిత్వం కోసం 2001లో కేసీఆర్ పడికిలి బిగించి ఉద్యమాన్ని మొదలుపెట్టారని, ఉద్యమం మొదలు పెట్టినప్పుడు ఉత్పన్నమైన అన్ని అనుమానాలను కేసీఆర్ పటాపంచలు చేశారని తెలిపారు. ఒక రక్తం చుక్క కూడా చిందించకుండా రాష్ట్రం సాధించిన ధీరుడు కేసీఆర్ అని కొనియాడారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా గుండె ధైర్యంతో బీఆర్ఎస్ పార్టీని, తెలంగాణను కాపాడుతూ వచ్చారని, తెలంగాణ ఉట్టిగనే రాలేదు, కేసీఆర్ మేధస్సును కరిగిస్తే వచ్చిందని స్పష్టం చేశారు. రాజకీయ కుట్రలను చేధించి తెలంగాణ వాదాన్ని ప్రజల్లో నిలబెట్టారని పేర్కొన్నారు. కుంభమేళ తరహాలో జరగబోయే ఈ రజతోత్సవ సభకు అన్ని వర్గాల ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ నవయువకుల కోసం రజతోత్సవ సభ జరుగుతుందని, సభకు యువత పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. మహిళలకు నెలకు 2500, తులం బంగారం, స్కూటీలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని, కాంగ్రెస్ చేతిలో మోసపోయిన ప్రతీ ఒక్కరు సభకు రావాలని ఆహ్వానిస్తున్నానని అన్నారు. మహిళా సాధికారతకు కేసీఆర్ బాటలు వేశారని, మున్సిపాలిటీల్లో, మార్కెట్ కమిటీల్లో మహిళలకు రిజర్వేషన్లు కేసీఆర్ కల్పించారని, బీసీ, ఎస్సీ, ఎస్టీ ఆడబిడ్డల కోసం ప్రతీ జిల్లాలో హాస్టల్ తో కూడి డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. మహిళలు భారీ ఎత్తున సభకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. రైతులు గుండెలపై చేయి వేసుకొని పడుకునే పరిస్థితిని కేసీఆర్ సృష్టించారనీ, కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి లక్షలాది ఎకరాలు ఎండిపోయేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులంతా గులాబీ దండులా రజతోత్సవ సభకు కదలిరావాలని కోరుతున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ నయవంచన చేయని వర్గమే లేదని, 2004లో తెలంగాణ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, 1400 మంది బలిదానాలు చేసుకుంటే పదేళ్ల తర్వాత తెలంగాణ ఇచ్చిందనీ చెప్పారు.

# 7 గురు పోలీస్ కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుల్స్‌గా ప్రమోషన్స్

**సి పి సాయి చైతన్యను కలిసిన పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ లు**
**అభినందించిన పోలీస్ కమీషనర్ సాయి చైతన్య**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఆదేశానుసారంగా నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పోలీస్ కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన 7 గురు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య పువ్వుల మొక్క అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. గత కొంత కాలంగా ప్రమోషన్స్ గురించి ఎదురుచూస్తున్న కానిస్టేబుల్స్ కు హెడ్ కానిస్టేబుల్స్ గా ప్రమోషన్ రావడంతో సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారని, ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన హెడ్ కానిస్టేబుల్స్ లకు పోలీస్ కమీషనర్ శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారి వివరాలు:కె. గంగా ప్రసాద్ (పి.సి : 1699) రుద్రూర్ పోలీస్ స్టేషన్, కె. ఉషా శేఖర్ ( పి.సి :1694) ముగుపాల్ పోలీస్ స్టేషన్, ఎ. భూమ్ రాజ్, (పి.సి : 1690) టౌన్ 2 పోలీస్ స్టేషన్, ఎన్. శ్రీనివాస్ రాజ్ (పి.సి : 1719) టౌన్ 2 నిజామాబాద్, కె. కృష్ణ (పి.సి : 1612) పోలీస్ కంట్రోల్ రూమ్ నిజామాబాద్, సయ్యద్ అఫ్జల్ (పి.సి :117) ఆర్మూర్ పోలీస్ స్టేషన్, జె. కెర్బాజీ, (పి.సి : 1691) సి.సి.ఎస్ పోలీస్ స్టేషన్.

# అన్యాయం జరిగిన కార్మికునికి అండగా నిలుస్తున్న

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి....**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని "రిషిక్ ఇంజనీరింగ్ సర్వీస్ శ్రీరామ్ నగర్ సూరారం" ఇండస్ట్రియల్ ఏరియా కంపెనీ లో పవన్ కుమార్ కార్మికుడు ఒక కాంట్రాక్టర్ అవినాష్ దగ్గర గత కొన్ని సంవత్సరల నుంచి కంపెనీలో పని చేసేవాడు.కంపెనీ యజమాన్యం పవన్ కుమార్ అనే హెల్పర్ కు గత నెల ఫిబ్రవరి వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో డ్యూటీ మానేయడం జరిగింది.ఫిబ్రవరి నెల వేతనం ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు కంపెనీ కాంట్రాక్టర్ అవినాష్ ను అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని,బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు..వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ కాంట్రాక్టర్ అవినాష్ తో పలుమార్లు చర్చించి కార్మికుడు పవన్ కుమార్ కు రావాల్సిన ఫిబ్రవరి నెల వేత్తనం ఇప్పించడం జరిగింది.కార్మికుడు పవన్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజుల్లో కూడా కార్మికులకు న్యాయం చేయడంలో ముందుండి ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతి కార్మికునికి న్యాయం చేస్తున్న రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనిల్,సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు..

# మాజీ సర్పంచ్ ఎంపీటీసీల కౌన్సిలర్ ఫోరం రాష్ట్ర కమిటీ సమావేశం!





టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్:

పంచాయతీరాజ్ 73, 74 చట్టాల హోదా దినోత్సవం సందర్భంగా మాజీ సర్పంచ్, ఎంపీటీసీల కౌన్సిలర్ ఫోరం రాష్ట్ర కమిటీ సమావేశం తెలంగాణ రాష్ట్ర కమిటీ మాజీ సర్పంచ్, ఎంపీటీసీల కౌన్సిలర్ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల వెంకటస్వామి అధ్యక్షతన గురువారం సుందరయ్య భవన్ లో సమావేశం నిర్వహించారు. 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1993 ఏప్రిల్ 24న గ్రామ పంచాయతీలకు రాజ్యాంగబద్ధమైన హోదాను కల్పించింది, ఇది పంచాయతీరాజ్ దినోత్సవం ప్రారంభానికి దారితీసిందని ఈ సమావేశంలో తెలిపారు. మాజీ సర్పంచ్ ఎంపీటీసీల ఫోరంల భవిష్యత్ కార్యాచరణ నిర్వహించి ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు.ఈ సమావేశం అనంతరం బైండ్ల భూపతికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రావణ్ గౌడ్, జనరల్ సెక్రెటరీ రాజన్న, కోశాధికారి బైండ్ల భూపతి తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జిని కలిసిన న్యాయవాదులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జి. వీ. ఎస్. భరత లక్ష్మి నియమితులై బాధ్యత స్వీకరించిన సందర్భంగా ఆమెను తమ కార్యాలయంలో న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పకూర్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో న్యాయ వ్యవస్థ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# డైరెక్టర్ పదవికి రాజీనామ

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.



మాక్లూర్ వ్యవసాయ ప్రాథమిక సహాకరసంఘం డైరెక్టర్ (2) పదవికి గంగోని చిన గంగాధర్ గురువారం రాజీనామ చేశారు.ఈ సందర్భముగా గంగాధర్ మాట్లాడుతూ, గత నాలుగు సంవత్సరాలు నా పదవిని నిజాయితీగా బాధ్యతగనిర్వర్తించాని అన్నారు.సొసైటీలో కోట్లలో అవినీతి జరుగుచున్నదని పైబాధికారులకు విన్నవించిన, సోసైటి సొమ్మును రోకవరీ చేయడం లేదని వాపోయారు. సొసైటీలో అవినీతి సహించలేక మనస్ఫూర్తిగా తనంతటతానే తన పదవికి రాజీనామా చేసి సహకారం సంఘం అధికారికి అందజేసినట్లు ఆయన తెలిపారు. సొసైటీలో ఎలాంటి లావాదేవీలకు తనకు సంబంధం లేదని రాజీనామ లేఖలలో పేర్కొన్నారు.

# పహల్గాం లో ఉగ్రవాదుల దాడికి నిరసన గా ర్యాలీ

- **పాకిస్తాన్ టెర్రరిస్టులను అంతం చేయాలి...**
- **ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిటినీడి రామారావు,**
- **ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

పాకిస్తాన్ టెర్రరిస్టులను అంతం చేయాలని ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిటినీడి రామారావు, కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న లు డిమాండ్ చేశారు.గురువారంకూకట్ పల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ ప్రధాన రహదారిపై ఉన్న వివేకానంద విగ్రహం ముందు భారతదేశం లోని జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని అనంతనాగ్ జిల్లా పహల్గాం ప్రాంతంలో బైనారస్ పార్క్ ప్రాంతంలో భారతీయ పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులు జరిపి అత్యంత క్రూరంగా హత్య చేయడంపై దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్న సందర్భంలో కూకట్ పల్లి వివేకానంద నగర్ లో ప్రవత్తులు వెలిగించి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బద్రీనాథ్, నర్సింహారెడ్డి,జగన్, శ్రీహరి,సంతోష్, గణేష్, మదన్,లింగస్వామి,వి ఆర్ విజయ లింగం,జితేందర్, జగదీష్, నరసింహ, పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ని తనిఖీ చేసిన కమిషనర్



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూస్ పోలీస్ స్టేషన్ ను నిజామాబాద్ కమిషనర్ పి.సై చైతన్య ఆకస్మితంగా తనికి చేశారు. ఈ సందర్భముగా పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. రిసెప్షన్ సెంటర్ ను, సిబ్బంది పనితీరు తెలుసుకొన్నారు,సిబ్బందితో మాట్లాడి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఈయనతోపాటు నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్, మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది ఉన్నారు.

# రెగ్యులరైజేషన్ కోసం జేఎన్‌టియూహెచ్‌లో వ్యతిరేక శక్తుల దిష్టిబొమ్మ దహనం



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

హైదరాబాదులోని జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీలో రెగ్యులరైజేషన్ నిరసనలో భాగంగా ఐదవరోజు రెగ్యులరైజేషన్ కి వ్యతిరేకంగా పనిచేస్తున్న శక్తుల యొక్క దిష్టిబొమ్మను ఊరేగించడం జరిగింది ఈ సందర్భంగా గత 15,20 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తూ ఉండి లేని జీతాలతో జీవితాలను గడుపుతూ రెగ్యులరైజేషన్ కోసం ఎదురుచూస్తూ చివరగా ఈ వ్యతిరేక శక్తులు చేసే అటువంటి దుశ్చర్యలకి బాధతో వారి దిష్టిబొమ్మను దహనం చేస్తూ ప్రభుత్వానికి సంకేతాన్ని ఇవ్వడం జరిగింది. ఎన్నో మార్లు సీఎం ని కలిసినప్పుడు మా విషయంలో వారు సానుకూలంగా ఉన్నారు.ప్రభుత్వంలోని పెద్దలు సలహాదారులు కూడా ఎన్నో సందర్భాల్లో మా విషయం పట్ల సానుకూలతను వ్యక్తం చేయడం జరిగింది. కానీ విశ్వవిద్యాలలకు సంబంధించినటువంటి కొంతమంది అధికారులు ప్రభుత్వాన్ని తప్పు తోవ పట్టిస్తూ మా అంశాన్ని వివిధ రకాలుగా అభివర్ణించి మా మీద ప్రభుత్వానికి వ్యతిరేకం గా చెప్పడం జరుగుతుంది. ఈ సందర్భంగా మేము ప్రభుత్వాన్ని వేడుకునేది ఒకటే, మీరు ఇచ్చిన హామీ ప్రకారము మమ్మల్ని రెగ్యులర్ చేయండి మేము ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాము, మాకు ప్రాజెక్టులు లేవు మాకు రీసెర్చ్ గైడ్ షిప్ లేదు, మేము ఒక మిషన్ లాగా కాలేజీకి వస్తున్నాము పనులు చేస్తున్నాము. ఇచ్చిన జీతం తీసుకొని వెళ్ళిపోతున్నాము అలా రాష్ట్రంలో 1176 మంది ఎంతో బాధ అనుభవిస్తున్నారు మా బాధకి సీఎం రేవంత్ రెడ్డ, ఫుల్ స్టాప్ పెడతారని ఆశతో ఎదురుచూస్తున్నాము..

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

శుక్రవారం,
25-04-2025
8

## ప్రభుత్వ కళాశాలలు ఆక్సిజన్ లాంటివి

**అత్యంత ప్రతిభను కనబరిచి, ర్యాంకులను సాధించిన 40 మంది విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ సదానందం..**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

పేద దళిత శ్రామిక వర్గాల బిడ్డలను ప్రభుత్వ విద్యా సంస్థలు ఆక్సిజన్ వలె కాపాడుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల నుండి తక్కువ జీపీఏ తో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధిస్తున్నారని, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ లో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో అత్యంత ప్రతిభను కనబరిచి, ర్యాంకులను సాధించిన 40 మంది విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని వసతులతో పాటుగా, నిష్ణాతులైన అధ్యాపక బృందం పనిచేస్తున్నారని, ఇంటర్ విద్య పూర్తిగా ఉచితంగా అందించ బడుతుందని, అర్హులైన విద్యార్థులందరికీ స్కాలర్షిప్ సౌకర్యంతో పాటు, పాఠ్యపుస్తకాలను అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని ఎస్ఎస్సి పాసైన విద్యార్థుల తల్లిదండ్రులు వినియోగించుకుని, విద్యార్థుల భవిష్యత్తుకు సహకరించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో ఎం. కుమార్, ఎన్ఎస్ఎస్ ఇంచార్జి జె. స్వాతి, బి. శ్రీను, ఎండి.రియాజ్,చొప్పరి శ్రీనివాస్, నవీన్ కుమార్, సురేందర్, బి. రవి, పూర్ణిమ, భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు....

# రేవంత్ రెడ్డి గో బ్యాక్, కేసీఆర్ కమ్ బ్యాక్..

**ఇది తెలంగాణ సకలజనాభిప్రాయం**

**అవినీతి, అణచివేత, కేసులు, అరెస్టులు, భూకబ్జాలు తప్ప అణాపైసంత అభివృద్ధి ఉందా..?**

**కాంగ్రెస్ పాలనలో సీఎం ఫ్యామిలీ తప్ప ఎవరూ సంతోషంగా లేరు**

**తెలంగాణ సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ కారు, సారు కేసీఆర్ రావాల్సిందే**

**వరంగల్ సభకు గులాబీ శ్రేణుల సమాయత్తం**

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రేవంత్ రెడ్డి గో బ్యాక్, కేసీఆర్ కమ్ బ్యాక్ అనేది తెలంగాణ సకలజనాభి ప్రాయమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన అందుబాటులో ఉన్న నేతలతో వరంగల్ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లేందుకు చేస్తున్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిది ఒక దిక్కూచి లేని దిక్కుమాలిన పాలన అని మండిపడ్డారు. అంతులేని అవినీతి, అణచివేత, కేసులు, అరెస్టులు, భూకబ్జాలు తప్ప రాష్ట్రంలో అణాపైసంత అభివృద్ధి ఉందా...? అని నిలదీశారు. కేసీఆర్ హయాం తెలంగాణకు స్వర్ణయుగమని, అభివృద్ధి పరుగులు పెట్టిందని, ప్రతీ ఇంట్లో సంక్షేమం, ప్రతీ కంట్లో సంతోషం కనిపించిందని అయన గుర్తు చేశారు. రాష్ట్రానికి శనిలా దాపురించిన రేవంత్ హయాంలో అభివృద్ధి, సంక్షేమం మూసీలో కలిసిపోయి ప్రతీ ఇంట్లో సంక్షోభం, ప్రతీ కంట్లో విషాదం కనిపిస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ దుర్నీతికి కేసీఆర్ పదేళ్ల ప్రగతి వైభవం మసకబారుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చి ఎన్నికల హామీలను మొత్తం పాతరేసిన కాంగ్రెస్ పదహారు నెలల పాలనలో సీఎం రేవంత్ రెడ్డి ఫ్యామిలీ తప్ప ఎవరూ సంతోషంగా లేరన్నారు. వరంగల్ బీఆర్ఎస్ సభతో కాంగ్రెస్ సర్కార్ పతనం ఆరంభం కావడం తథ్యమని ఆయన చెప్పారు. హామీ ఇవ్వక పోయినా 13 లక్షల మంది పేదింటి ఆడపిల్లలకు 11,000 కోట్లు ఖర్చుపెట్టి కళ్యాణ లక్ష్మి పథకం అమలు చేసిన ఘనత కేసీఆర్ ది అని, రైతుబంధు, రైతు బీమా, ఉచిత చేప పిల్లల పంపిణీ, ఉచిత గొర్రెల పంపిణీ, కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, కంటి వెలుగు, అమ్మ ఒడి హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం ఇలా అనేక పథకాలు చెప్పకపోయినా అమలు చేశాం అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, కల్యాణ లక్ష్మి, కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టులు, 24గంటల కరెంట్, ఇంటింటికి మిషన్ భగీరథ మంచినీళ్లు, మెరుగైన వైద్యం, సర్కారు విద్యా సంస్థలలో సౌకర్యాలు, ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు, పెన్షన్లు మళ్లీ కావాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ రావాల్సిందే అన్నారు. తెలంగాణ సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ కారు, సారు కేసీఆర్ రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని జీవన్ రెడ్డి అన్నారు. కాగా ఈనెల 27వ తేదీన వరంగల్ నగరంలోని ఎల్కతుర్తి వద్ద జరగనున్న బీఆర్ఎస్ ప్లీనరీ మహాసభకు తరలివెళ్లేందుకు నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గులాబీ శ్రేణులు సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లాతో బీ ఆర్ఎస్ ది పేగు బంధమన్నారు. బీ ఆర్ఎస్ ఆవిర్భావం తరువాత పార్టీకి తొలి అధికార పదవిని అందించిన చరిత్ర నిజామాబాద్ జిల్లాదన్నారు. మళ్లీ పార్టీకి పూర్వవైభవం తేవడంలో, కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయడంలో కూడా నిజామాబాద్ జిల్లా ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. 'నిజామాబాద్ జిల్లా పంతం, ఇందిరమ్మ హింసారాజ్యం అంతం' అనే దీక్షతో వరంగల్ బాటపడదామన్నారు. సమైక్యాంధ్ర పాలనలో ఆర్మూర్ లో జరిగిన బీఆర్ఎస్ ప్లీనరీ సందర్భంగా ఆర్మూర్ ప్లీనరీ పంతం, తెలంగాణ సొంతం, సమైక్య పాలన అంతం అనే నినాదంతో పనిచేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అలాగే ఇప్పుడు వరంగల్ రజతోత్సహ మహాసభ స్ఫూర్తిగా ఆర్మూర్ నియోజక వర్గంలో గులాబీ ఆర్మీ పంతం - దుష్ట కాంగ్రెస్, భ్రష్ట బీజేపీల అంతం అనే దీక్ష చేపడదామని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సహం తెలంగాణ ఇంటి పార్టీ పండుగగా ఆయన అభి వర్ణించారు. ఓరుగల్లు పోరుగడ్డకు తండోప తండాలుగా తరలిపోయి కేసీఆర్ నాయకత్వానికి అండగా నిలుద్దామని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆర్మూరు టూ వరంగల్ గులాబీ మయం చేద్దామని, దారి పొడవునా జై తెలంగాణ, జై కేసీఆర్ నినాదాలతో మారుమోగిద్దామని ఆయన అన్నారు. వరంగల్ పార్టీ మహాసభకు నేతలు, కార్యకర్తలు గులాబీ దుస్తులు ధరించి కదం తొక్కాలని జీవన్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో జడ్పి మాజీ ఛైర్మన్ విఠల్ రావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుజీత్ సింగ్, వి. సత్యప్రకాష్, శేఖర్, రాజేశ్వర్ రెడ్డి, వెల్మల్ రాజన్న, మచ్చర్ల సాగర్, మస్త ప్రభాకర్, పూజ నరెంధర్, ముత్యం, రజనీష్, పోల సుధాకర్, అభిలాష్, ఏజాజ్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమ్ముూ కాశ్మీర్ పర్యాటకులపై ఉగ్ర దాడి అమానుషం.. : జగదీశ్వర్ గౌడ్




టైమ్స్ ఆఫ్ వార్త-కూకట్ పల్లి

జమ్మూ కాశ్మీర్ పహాల్గామ్ లోని పర్యటకుల బృందాన్ని లక్ష్యంగా చేసుకొని వారిపై జరిగిన భయంకరమైన ఉగ్రదాడిని ఖండిస్తున్నాం, అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్, ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరాలని చందనగర్ డివిజన్ అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ చౌరస్తా తిరిగి అంబేద్కర్ విగ్రహం వరకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో చందనగర్ డివిజన్ నాయకులు కట్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమంలో, హఫీజ్పేట్ కార్పొరేటర్ పూజిత గౌడ్, ఎంబిసి చైర్మన్ జేరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, అధ్యక్షులతో కలిసి పాల్గొని ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళు లర్పించరు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పలు ప్రాంతాల నుండి కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిని ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేస్తూ..ఉగ్రవాదుల చర్యను ఖండించారు..ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళా అధ్యక్షులు, నాయకులు,డివిజన్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## ఆ ఇద్దరూ పాక్ జాతీయులే

**పహల్గామ్ ఉగ్రవాదుల గుర్తింపు**



న్యూఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడులలో ప్రత్యక్షంగా పాల్గొన్న ముగ్గురిలో ఇద్దరు పాకిస్థానీ జాతీయులు అని భద్రతా బలగాలు ప్రాధమికంగా గుర్తించాయి. ఉగ్రవాదుల నమూనా రూపాలను తెలిపే స్కెచ్‌లను జమ్మూ కశ్మీర్ పోలీసులు ఒక్కరోజు క్రితమే విడుదల చేశాయి. ఆచూకిని తెలిపే సమాచారం అందించిన వారికి రూ 20 లక్షల రివార్డును ప్రకటించారు. పహల్గామ్ దాడుల్లో పాకిస్థాన్‌కు చెందిన ఇద్దరు ఉగ్రవాదులే కీలక పాత్ర పోషించారని పసికట్టారు. ఈ ఇద్దరు ఉగ్రవాదుల గుర్తింపు వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఇద్దరిలో ఒక్కరు హాషిం మూసా అలియాస్ సులేమాన్ మరొక్కడు అలీ భట్ అలియాస్ తహా భట్ అని అధికారులు తెలిపారు. ఇక మూడో టెర్రరిస్టు జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌కు చెందిన అబ్దుల్ హుస్సేన్ థోకర్ అని గుర్తించారు. ఈ వ్యక్తి భారతీయ పౌరుడు.

## ఎడపల్లి మండలంలో పంచాయతీ రాజ్ దినోత్సవం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

జాతీయ గ్రామ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నిజామాబాదు జిల్లా ఎడపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంల వద్ద ప్రత్యేక గ్రామ సభ సమావేశం, ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సందర్భంగామండలంలోని ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు మాట్లాడుతూ దేశానికి పట్టు కొమ్మలు గ్రామాలే అని,పచ్చదనం, పరిసరాల పరిశుభ్రత పాటించాలని,ఇంకుడు గుంతలు,మరుగుదొడ్లు నిర్మించుకోవాలని వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,ఆశ కార్యకర్తలు,గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఊహించని రీతిలో ఉగ్రవాదులకు శిక్ష

మొదటి పేజీ తరువాయి)..

ఈ అంశంలో దేశం దృఢంగా ఉంది. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ భారత్ తో ఉన్నారని, అన్నారు. ఈ సమయంలో భారతదేశానికి దన్నుగా నిలిచిన వివిధ దేశాల ప్రజలకు, నాయకులకూ కృతజ్ఞతలు తెలుపుతున్నానని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు. సౌదీ అరేబియాలో అధికారపర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ.. టెర్రరిస్ట్ దాడి వార్త తెలియడంతో పర్యటన రద్దుచేసుకుని తక్షణం స్వదేశం చేరుకున్నారు. ప్రధాని ఆధ్వర్యంలో బుధవారం రాత్రి భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్తాన్ పై దౌత్యపరమైన కఠిన చర్యతీసుకోవాలని నిర్ణయించింది. సింధు జలాల ఒప్పందాన్ని రద్దుచేస్తున్నట్లు ప్రకటించింది. వాఘా వద్ద ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ మూసివేస్తున్నట్లు ప్రకటించింది. పాక్ జాతీయులకు వీసాలు నిలిపివేస్తూ, పాక్ పౌరులు ఎవరూ భారతదేశంలో పర్యటి ంచడానికి అనుమతించబోమని పాకిస్తాన్ హైకమిన్‌కు తెలియజేసింది. అలా గే మే 1 నాటికి హైకమిషన్ల లోని దౌత్యసిబ్బంది సంఖ్య ను 55నుంచి 30కి తగ్గించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.



# భారత రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

- **కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంఖాల దాసు**





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకమై పార్టీలకతీతంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని హక్కులను కాపాడుకోవాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంఖాల దాసు పిలుపునిచ్చారు. యాచారం మండలలోని నందివనపర్తి, మంతన్ గౌరెల్లి, చింత పట్ల గ్రామాలలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ లో భాగం గా జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులుమల్ రెడ్డి అభిషేక్ రెడ్డితో కలిసి ఆయా గ్రామాల్లో జరిగిన ర్యాలీలలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మంఖాల దాసు మాట్లాడుతూ... ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరచిన దాని ప్రకారం బడుగు బలహీన వర్గాలతో పాటు దళిత గిరిజనులకు రిజర్వేషన్లతో పాటు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో సమాన వాటా కల్పించాలని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. దీంతో పాటే ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కూడా ఆనాడు ఇందిరాగాంధీ హయాంలోనే పొందుపరిచినట్లు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే దేశం, రాష్ట్రంలో పేద ప్రజలకు, దళిత గిరిజనులకు న్యాయం జరుగుతుందని వివరించారు. రాజ్యాంగం రక్షణ కోసం గ్రామ స్థాయి నుండి యువకులు ప్రజలు చైతన్యం కావాలని ఆయన కోరారు. ఆనాడు ప్రధాని మన్మోహన్ సింగ్ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని, నేడు ఆ పథకం దేశవ్యాప్తంగా కోట్లాదిమందికి ఉపాధి హామీ కల్పిస్తుందని చెప్పారు. భారత దేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుందని గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుందన్నారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాల రాస్తున్నదని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. దేశ ప్రజలకు సమనహక్కులు, సమ న్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తున్న బీజేపీ పాలకుల తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాలరాస్తూ కట్టు, బొట్టు, తిండి, పూజ అన్నిటి పైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారని విమర్శించారు. అంతే కాకుండా ఇటీవల కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్ షా పార్లమెంట్ లో రాజ్యాంగాన్ని, రాజ్యాంగ సృష్టికర్త అయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ని ఘోరంగా అవమానించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడి పైన ఉన్నదని ఆ నేపథ్యంలోనే యువనేత రాహుల్ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి వెళ్లి మహాత్మగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు మాలలు వేసి నివాళులరంపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ, మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999